ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 101 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..
11 మంది మృతి
2

పాకిస్థాన్‌లో పోలీసు చెక్‌పోస్ట్‌పై ఆత్మాహుతి దాడి
ఈ ఘటనలో 11 మంది మృతి, 30 మందికి గాయాలు
పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి
దాడికి బాధ్యత ప్రకటించుకున్న తెహ్రీక్-ఇ-తాలిబన్





టెట్ ఫలితాలు విడుదల
2



చాకలి ఐలమ్మకు సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్ దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ యోధురాలికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ గారు భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సింగిడి)

ధిక్కార స్వరానికి
ఐలమ్మ నిలువెత్తు రూపం
2

ఘన నివాళి అర్పించిన కేసీఆర్

జెండా మారింది.. తీర్పు మిగిలింది!

ఖైరతాబాద్‌లో మళ్లీ ఎన్నికల వేడి

గుమ్మం మారితే.. గడప మారినట్టేనా..! గెలిపించిన జెండా మారితే.. గెలుపు లెక్కలు కూడా మారి పోతాయా..! ఒక చేత్తో ఇచ్చిన తీర్పు.. మరో చేత్తో మార్చేస్తే.. దానికి ప్రజా స్పందన ఎలా ఉంటుంది అన్నదే ఇప్పుడు అసలు చర్చ. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన దానం నాగేందర్.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయగా.. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీ అయింది.. ఇప్పుడు మరోసారి ప్రజల తీర్పు ముందుకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్ బ్యూరో - సింగిడి



దానం రాజకీయ ప్రయాణానికి బ్రేక్
కోర్టు తీర్పుతో ఖాళీ అయిన సీటు
కాంగ్రెస్‌లో టికెట్ టెన్షన్
బీఆర్ఎస్ ఎవరిని దింపే?
ప్రజా కోర్టులో దానం తేల్చుకోవాల్సిందే

దానంపై అనర్హత వేటు

ఒక పార్టీ గుర్తుపై గెలిచి.. ఆ తర్వాత మరో పార్టీలో చేరిన వ్యవహారమే దానం అనర్హత కేసుకు కేంద్రంగా మారింది. న్యాయస్థానాల్లో సుదీర్ఘంగా సాగిన ఈ వ్యవహారానికి సుప్రీంకోర్టు నిర్ణయంతో మరో కీలక మలుపు వచ్చింది. అయితే కోర్టు తీర్పు తర్వాత దానం నాగేందర్ మళ్లీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని.. అవకాశం వస్తే పోటీ చేసి గెలుస్తానని గతంలో ధీమా వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నానని కూడా చెప్పిన ఆయన.. ఆ సమయంలో సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదన్నారు.

...మిగతా 2లో



మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
భారతరత్న ఇవ్వకపోవటం శోచనీయమని ఆవేదన
2

మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ సేవలను సీఎం కొనియాడారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సింగిడి)

ఐలమ్మ ధైర్యం ముందు తరాలకు ఆదర్శనీయం

'నినాదం' సీఈఓ మోహన్ పూసాల
ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తంగా ప్రవేశపెట్టాలి
జిల్లా నాయకులు కొండపర్తి సంజీవ్
కోల్ సిటీలో ఘనంగా జయంతి వేడుకలు

గోదావరిఖని,సెప్టెంబరు 26(సింగిడి):

తెలంగాణా వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి 'నినాదం' దినపత్రిక సీఈఓ మోహన్ పూసాల,బీజేపీ నేత,సంఘం జిల్లా నాయకులు కొండపర్తి సంజీవ్ ముఖ్యాతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఐలమ్మ చిత్రపటం,విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యం ముందు తరాలకు ఆదర్శనీయమని,ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని తెలిపారు. రజకులు,ఇతర బీసీ వర్గాలు చట్టసభల్లో అడుగు పెట్టాలని అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు భవిష్యత్తులో జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు కేటాయించాలని వారు అన్నారు. దీనికి గాను రజకులతో పాటు ఇతర బీసీ వర్గాలు ఐక్యతా భావాన్ని కలిగిఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పైడి రాజయ్య వడ్లూరు దేవయ్య, రాగుల రవీందర్, ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు పూసాల శ్రీనివాస్,గోదావరిఖని పట్టణ బస్తీ పెద్దలు ముక్కెర శ్రీనివాస్, జాలిగపు ఐలయ్య, మామిడి పోశం. గూడెపు రామచందర్. రామడుగు కొమురయ్య. నేరెళ్ల రవీందర్, కాసర్ల సురేష్, సంపత్,ఉల్లంగుల లక్ష్మయ్య , నడిగొట్టు పోశం,ఎదవల్లి లింగయ్య, శనిగరం రాజేశం ,మా ఊరపు మల్లేష్, కొల్లూరు గోపాల్, ఓరుగంటి లింగయ్య, పాలడుగుల కనకరాజు. నగునూరి శంకర్, . ఎజ్జ రాజయ్య, మడికొండ ఓదమ్మ,దామనపల్లి రాజేశం, బొడ్డుపల్లి నారాయణ ,రాపాల మల్లయ్య, జనగామ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తి అసాధారణ కీర్తి - బీజేపీ నేత కందుల సంధ్యారాణి

అనంతరం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యకమంలో రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ ఇంచార్జి కందుల సంధ్యారాణి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి అసాధారణ కీర్తి అని ఆమె ఘనతను కొనియాడారు. ఆపై ఎంఆర్పీఎస్ నాయకులు రాసపల్లి రవికుమార్ సైతం ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి మాట్లాడారు.





కాళేశ్వరం బ్యారేజీల
పునరుద్ధరణ
2

2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి
అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు..
భద్రత, నాణ్యత విషయంలో రాజీలేదు
జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో
అసంతృప్తి
2

2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది: కేటీఆర్
సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు కేటీఆర్ పిలుపు

సర్ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన

అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత హాజరు అవసరం లేదు

కొత్త ఓటర్లు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు
20 రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటరు జాబితా సవరణ పూర్తి
ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి
2





గణేశ్ నిమజ్జనం సక్సెస్..
2

పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్

అధికార పార్టీ ఐలమ్మను విస్మరించింది

పెద్దపల్లిలో బీసీ జెండా ఎగరటం ఖాయం.. బీసీ నేత కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి,సెప్టెంబరు 26 (సింగిడి)

మహిళలు, ఉద్యమకారులు ఆదర్శంగా తీసుకునే వీరనారి చాకలి ఐలమ్మ ను పెద్దపెల్లి లోని అధికార కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని బీసీ నేత కొలిపాక శ్రీనివాస్ ఆరోపించారు.వీరవనిత జయంతి సందర్భంగా పట్టణంలోని తిలక్ నగర్ లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో వింత రాజకీయం నడుస్తున్నదని, అన్ని పార్టీలకు చెందిన అగ్రవర్ణాల నేతలు ఉద్దేశపూర్వకంగానే బీసీలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. ప్రముఖంగా అధికారపార్టీ ధోరణిని ఆయన తప్పుబట్టారు.ఐలమ్మ జయంతిని ఓ ప్రక్క అధికారిక కార్యక్రమంగా ప్రకటించామని చెబుతూనే కాంగ్రెస్ పార్టీ అసంపూర్ణ మర్యాద కనబరుస్తున్నారన్నారు.జిల్లా కలెక్టరేట్,పోలీసు కమిషనరేట్ వంటి ప్రధాన కార్యాలయాలు మినహా స్థానిక పాలనా సంస్థల్లో ఐలమ్మ జయంతిని విస్మరించటం సోచనీయమన్నారు. ఉద్యమ నేతగా ఐలమ్మ పోరాటం ఎంతో గొప్పదని ఆయన అన్నారు.ఈ కాలం మహిళలకు ఆమె చరిత్ర తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దపల్లిలో త్వరలో బీసీ జెండా ఎగరవేసి అగ్రవర్ణ నాయకులకు గట్టి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.బీసీ సంఘాల నాయకులందరూ ఐకమత్యంగా ఉండి రాబోయే కాలంలో పెద్దపల్లిలో చరిత్ర తిరగరాయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట పెద్దసంఖ్యలో తన అభిమానులు, పలువురు బీసీ నాయకులు,తదితరులు ఉన్నారు.



పరిపాలన చేతకాకపోతే
తప్పుకోవాలి
2

రేవంత్ రెడ్డిది చేతగాని సర్కార్
ప్రభుత్వం పట్టిలేని తనంతో ఏటా 4 వేల మంది పసిపిల్లలు చనిపోతున్నారు
విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తున్నాం
టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



సర్ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (సింగిడి)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఊరటనిచ్చింది. ఓటర్లు వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బీఎల్వోలే ఓటర్ల ఇంటికి వచ్చి అవసరమైన డాక్యుమెంట్లను తీసుకుంటారని వివరించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమావేశమై పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. సవరణ ప్రక్రియలో భాగంగా ఫారం-6కు జతపరిచే డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని ఈ సందర్భంగా ఈసీ గుర్తుచేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్‌తో సహా ఇప్పటికే 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. జాబితాలో పేర్లు లేని వారు, యువత, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఇందుకోసం సంబంధిత నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని (ERO) సంప్రదించాలని, త్వరలో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని పేర్కొంది. ఇటీవల గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో గల్లంతైన ఉదంతంపై ఈసీ స్పందిస్తూ, బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి సర్వే చేయిస్తున్నామని తెలిపింది. గల్లంతైన వారిలో ఇప్పటికే 81 మంది ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకున్నారని గోవా సీఈవో వివరించారు. ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ సెక్రటరీకి రాసిన లేఖపై తలెత్తిన ఊహాగానాలపై కూడా ఈసీ స్పష్టత ఇచ్చింది. సదరు లేఖ ఎన్నికల సంఘానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఒక అధికారి పనితీరుకు సంబంధించినదని, అంతే తప్ప ఈసీ లేదా ఐటీ శాఖల విధానపరమైన అంశాలకు దానికి ఎలాంటి సంబంధం లేదని వివరించింది.

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది: కేటీఆర్

సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు కేటీఆర్ పిలుపు:

హైదరాబాద్, సెప్టెంబరు 26 (సింగిడి)

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి అధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజలోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటి వరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్తానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

హైదరాబాద్, సెప్టెంబరు 26 (సింగిడి)

ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతోపాటు పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు.జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు.''బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది'' అని ఉత్తమకుమారరెడ్డి స్పష్టం చేశారు.ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు.ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు. కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు.సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలపరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.''పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం'' అని మంత్రి తేల్చిచెప్పారు.డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను సీఎం గుర్తుచేశారు.

ఆర్థిక సంస్కరణలకు నాంది

దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు నాయకత్వంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ కీలక సంస్కరణలు చేపట్టారని రేవంత్‌రెడ్డి తెలిపారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపించారని పేర్కొన్నారు. ఆర్థిక సలహాదారుగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఎన్నో బాధ్యతలు నిర్వహించారని సీఎం గుర్తుచేశారు. దేశ విదేశీ మారక నిల్వలు తీవ్రంగా క్షీణించిన సమయంలో ఆయన అనుభవంతో తీసుకొచ్చిన ఆర్థిక సరళీకృత విధానాలు దేశానికి కీలక మలుపుగా నిలిచాయని అన్నారు.

పేదల కోసం కీలక చట్టాలు

మన్మోహన్ సింగ్ హయాంలో పలు కీలక చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు అమల్లోకి వచ్చాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత హక్కు చట్టం, ఆదివాసీ హక్కుల చట్టం, భూసేకరణ–పునరావాస చట్టం వంటి వాటిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశ శ్రేయస్సు కోసం



అనేక చట్టాలు తీసుకొచ్చిన మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. పేదల సంక్షేమం, దేశ ఆర్థిక ప్రగతి కోసం ఆయన చేసిన ఆలోచనలు, సంస్కరణలు భావితరాలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

తెలంగాణ బిల్లుపై సంతకం

తెలంగాణ చరిత్రను రెండు కీలక ఘట్టాలుగా చూడొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి కల్పించిన ఘట్టంలో జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పాత్రను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని చెప్పారు. అదేవిధంగా ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాటాన్ని సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో సాకారం చేసుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుపై మన్మోహన్ సింగ్ చేసిన సంతకాన్ని స్మారక పార్క్‌లో పదిలపరిచామని తెలిపారు. పార్క్‌ను సందర్శించే ప్రతి ఒక్కరికీ ఆయన స్వదస్తూరి సంతకం కనిపించేలా ఏర్పాటు చేశామని చెప్పారు. మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు వ్యక్తిగతంగా గౌరవంగా భావిస్తున్నానని సీఎం తెలిపారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థలకు కేంద్రంగా ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఐఎస్‌బీ, అమెరికన్ కాన్సులేట్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్న ప్రాంతంలో మన్మోహన్ సింగ్ విగ్రహం, స్మారక పార్క్ ఏర్పాటు చేయడం సముచితమని పేర్కొన్నారు.

భారతరత్న ఎందుకు ఇవ్వకూడదు?

మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం గర్వించదగ్గ జాతిరత్నాన్ని రాజకీయ అంశాల నేపథ్యంలో గుర్తించక పోవడం బాధాకరమని అన్నారు. కొన్ని సందర్భాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతదేశ ఆర్థిక ప్రగతికి, పరిపాలనా సంస్కరణలకు విశేష కృషి చేసిన మన్మోహన్ సింగ్ స్మారకం ఢిల్లీలో ఉండాలని సీఎం అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ అంశాలను తెలంగాణ ఎంపీలు పార్లమెంట్‌లో ప్రస్తావించాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి, మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, నవీన్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జెండా మారింది.. తీర్పు మిగిలింది!

కాంగ్రెస్ టికెట్ ఎవరికి?

ఇప్పుడు అసలు రాజకీయ ప్రశ్న ఇక్కడే మొదలవుతోంది. కాంగ్రెస్ దానం నాగేందర్‌కే మరోసారి అవకాశం ఇస్తుందా? లేక ఖైరతాబాద్‌లో స్థానికంగా రాజకీయ ప్రాతినిధ్యం ఉన్న పీజేఆర్ కుమార్తె విజయారెడ్డికి టికెట్ ఇస్తుందా? అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వర్గాల్లో దానం నాగేందర్‌తో పాటు విజయారెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. తుది నిర్ణయం మాత్రం పార్టీ అధిష్ఠానానిదే.

బీఆర్ఎస్ వ్యూహం

మరోవైపు బీఆర్ఎస్ కూడా ఖైరతాబాద్‌లో అభ్యర్థి ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. బలమైన స్థానిక పరిచయం, రాజకీయ అనుభవం ఉన్న నేతను బరిలోకి దింపే అంశంపై ఆ పార్టీ చర్చలు జరుపుతోంది. దానం వ్యవహారాన్ని కూడా ఉపఎన్నికలో ప్రధాన రాజకీయ అంశంగా మార్చే అవకాశం ఉంది.

ఇటీవలి అసెంబ్లీ ప్రభావం

అక్షర జ్ఞానం ఉన్నవారికే కాదు.. సామాన్య ప్రజలు సైతం సభను అర్థం చేసుకుని.. ఇలాంటి స్థాయిలో కూడా అసెంబ్లీ చర్చలు జరుగుతాయా అనే భావన కలిగే పరిస్థితి కనిపించింది. ప్రజా సమస్యలపై చర్చించి.. పరిష్కార మార్గాలు చూపాల్సిన సభలో.. భూములు, ఆస్తులు, పార్టీ మార్పులు, పరస్పర ఆరోపణల చుట్టూనే వాదోపవాదాలు సాగడం.. ప్రజాస్వామ్య వేదికల తీరుపై సహజంగానే ప్రశ్నలు రేకెత్తిస్తోంది. చివరికి సభలో జరిగే ప్రతి చర్చకు జవాబు చెప్పాల్సింది ప్రజలే.. వారి ఓటే అంతిమ గీటురాయి.

అసలు పరీక్ష

ఇప్పటివరకు దానం నాగేందర్ ఎదుర్కొన్నది కోర్టు పరీక్ష. ఇప్పుడు ఉపఎన్నిక జరిగితే.. అదే అంశం ప్రజల కోర్టులోకి వస్తుంది. ఒక పార్టీ గుర్తుపై గెలిచిన తర్వాత మరో శిబిరంలోకి వెళ్లిన ప్రజాప్రతినిధిని ఓటర్లు ఎలా చూస్తారు? ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి ఏం చేశారు? ప్రజల సమస్యలపై ఎంతగా స్పందించారు? అన్న అంశాలు కూడా ప్రచారంలోకి రావచ్చు. కాంగ్రెస్ టికెట్ దానంకే ఇస్తుందా? విజయారెడ్డికి అవకాశం వస్తుందా? బీఆర్ఎస్ ఎవరిని బరిలోకి దింపుతుంది? ఇవన్నీ రాజకీయ పార్టీల లెక్కలు. కానీ ఒక పార్టీ నుంచి గెలిచిన తర్వాత రాజకీయంగా మారిన ప్రజా ప్రతినిధిపై ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారన్నదే.. ఖైరతాబాద్ ఉపఎన్నికలో అసలు పరీక్ష.



గణేశ్ నిమజ్జనం సక్సెస్

హైదరాబాద్, సెప్టెంబరు 26 (సింగిడి)

హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి నంబరాలు జరుపుకున్నారు. నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేర్' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది. మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.



టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, సెప్టెంబరు 26 (సింగిడి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్-ఇన్‌సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ ఛైర్‌పర్సన్ శనివారం ఫలితాలను విడుదల చేశారు. జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పేపర్-1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు. పేపర్-2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు. పేపర్-2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67.00%) అర్హత సాధించారు. అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

పరిపాలన చేతకాకపోతే తప్పుకోవాలి

హైదరాబాద్, సెప్టెంబరు 26 (సింగిడి)

ఆదిలాబాద్ లోని రిమ్స్ లో జరిగిన ఘటనపై బాధపడని వారుండరు. కేవలం ఈ ప్రభుత్వం పట్టిలేని తనం కారణంగానే పిల్లలు మాడిమసయ్యారు. వైద్యం, విద్య విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాన్ని సరిచేసుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ విషయంలో ప్రజలంతా కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆదిలాబాద్ ఘటన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్న పరిస్థితిపై ఒక మిత్రుడు డేటా పంపించాడు. ఆ డేటా చూసిన తర్వాత రెండు రోజుల పాటు నిద్రపట్టలేదు. అత్యంత భయంకరమైన చేదు వాస్తవాలు అందులో ఉన్నాయి. 2020-21 లో 6 వేలు, 2022-23 లో 4,933, 2024-25 లో 3,853 మంది పసిపిల్లలు చనిపోయారు. ఏ జిల్లాలో చూసిన సరే దాదాపు 2 వందల వరకు పిల్లలు చనిపోయిన పరిస్థితి వుందని అన్నారు. న్యూయార్క్, దల్లాస్ చేస్తామన్న హైదరాబాద్ లో గతేడాది 1046 మంది పిల్లలు చనిపోయారు. అత్యంత హృదయ విదారకరమైన సంఘటనలు ఈ నివేదికలో ఉన్నాయి . వైద్యానికి 10 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి 5 శాతం మాత్రమే ఇస్తున్నారు. గతేడాది 13, 192 కోట్లు కేటాయిస్తే 9, 242 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రభుత్వం 22 రూపాయలు ఖర్చు చేస్తే అందులో రూపాయి మాత్రమే వైద్యానికి ఇస్తున్నారు. కేటాయించిన బడ్జెట్ లోనే 3 వేల కోట్లు వాడలేదు. కానీ ఆ తర్వాత మళ్లీ 1900 కోట్లు కేటాయించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ కడిగిపారేసింది. ఉన్న వాటిని ఖర్చు చేయకుండా మళ్లీ కేటాయింపులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 11 హెల్త్ స్కీమ్ లు ఉంటే 7 హెల్త్ స్కీమ్ లకు సున్నా బడ్జెట్ కేటాయించారు. ఆరోగ్యశ్రీ కి సంబంధించి 5 వందల కోట్లు బకాయిలు అలాగే పెండింగ్ లో ఉన్నాయి. రిమ్స్ లో ముఖ్యమంత్రి చెబితే గానీ బెడ్ దొరికే పరిస్థితి లేదు. సర్జరీ కావాలంటే దాదాపు 7 నెలల సమయం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. నీలోఫర్ హాస్పిటల్ లో 2 వందల శాతం బెడ్ ఆక్యుపెన్సీ ఉంటోంది. డాక్టర్లు, వైద్య సిబ్బంది శక్తికి మించి పనిచేస్తున్నారు. కలెక్టర్లు ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్స్, హాస్టళ్లను విజిట్ చేయటం లేదని ప్రశ్నిస్తున్నా. చిన్న జిల్లాలే కదా మీరు విజిట్ చేస్తే పరిస్థితి మారుతుంది కదా ఈ ప్రభుత్వానికి పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోండి. ఇంత మంది పిల్లలు చనిపోతే కనీసం మానవత్వం లేదా ఆరోగ్య శ్రీకి 7 వందల కోట్లు కేటాయిస్తే 140 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. రిమ్స్ ఘటన జరగటంతో హెల్త్ మినిస్టర్ ఆదిలాబాద్ వెళ్లారు.. కానీ గత మూడేళ్లలో ఎప్పుడు ఆయన ఆదిలాబాద్ జిల్లా కే వెళ్లలేదని అన్నారు. రిమ్స్ హాస్పిటల్ లో చాలా దారుణంగా పరిస్థితులు ఉన్నాయి. ప్రతిపక్షాలు, మంత్రులు వెళ్తున్న ఈ సమయంలో కూడా హాస్పిటల్ లో పరిస్థితులు అలాగే ఉన్నాయి. పైగా వచ్చిన రోజు హెలికాప్టర్ లో ఇంధనం అయిపోందని గొడవపడ్డాడే తప్ప..ప్రజల కోసం కలెక్టర్ తో మాట్లాడలేదు. ఇక నుంచి మేము ప్రతి జిల్లాలో గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్తాం. మీ ప్రాంతంలో ఉన్న ప్రతి హాస్పిటల్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను ఫోటోలు తీసి ప్రశ్నించాలని ప్రజలను, యువతను కోరుతున్నా. ఈ ప్రభుత్వం తోలు తీసైనా సరే పరిస్థితులను మనమే బాగుచేసుకుందాం. ఆడపిల్లల ఆరోగ్యం కూడా క్షీణిస్తోంది. శానిటరీ ప్యాడ్స్ పడే సెందుకు కూడా జాగ లేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో చాలా స్కూళ్లలో బాత్ రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉంది. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లి స్కూళ్లలో చూడండి. బాత్ రూమ్ లు లేని స్కూల్స్ ఉంటే మనమే చందా వేసుకొని కట్టిద్దాం. ఐటీడీఏలో 3 వందల కోట్లు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం వాడుకోవటం లేదు. రేవంత్ రెడ్డిది చేతగానీ, ఫెయిల్యూర్ సర్కార్ . విద్య, వైద్యం మీద ఫోకస్ చేస్తూ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నాం.నా ఫామ్ హౌస్ లో గజం భూమి కూడా కబ్జా ల్యాండ్ లేదు. ఎఫ్టీఎల్ లో కూడా లేదు. చట్టానికి లోబడే ప్రతి పైసా సంపాదించుకున్నాను. భవిష్యత్ లోనూ అలాగే ఉంటాను. అఫిడవిట్ లో ఉన్న దానికన్నా రూపాయి ఎక్కువ చూపించినా వారికే ఆ ఆస్తి ఇచ్చేస్తాను. ఈ ముఖ్యమంత్రి పరిపాలన చేతకాక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు



ధిక్కార స్వరానికి ఐలమ్మ నిలువెత్తు రూపం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సింగిడి)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. త

సంగారెడ్డి అభివృద్ధిలో తనవంతు కృషి

- మధురానగర్ రోడ్డు సమస్యను పరిష్కరిద్దాం
- త్వరలో వివిధ పార్టీల నాయకులతో, అధికారులతో సమావేశం
- జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్





సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 26 (సింగిడి): సంగారెడ్డి పట్టణ అభివృద్ధిలో తన వంతు కృషి చేయనున్నట్లు జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ సత్కార్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డిలోని మధుర నగర్ కాలనీలో గల కాలనీ ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుల్ను సురేష్ శెట్కార్ ఆహ్వానం మేరకు ఆయన గణేష్ ఉత్సవ మంటపంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సురేష్ శెట్కార్ మాట్లాడుతూ వివిధ కాలనీ నాయకులు అందించిన వినతులను స్వీకరించి, కాలనీల సమస్యలను తన వంతు కృషిగా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అలాగే మధురానగర్ లో రోడ్డు గురించి ఏర్పడిన వివాదంలో త్వరలో ఒక చక్కని పరిష్కారం లభించబోతుందని ఎంపీ అన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధులలో నుండి ప్రత్యేక నిధులు ఇప్పిస్తానని, ఇంకా అవసరమైతే తాను కూడా ఎంపీ పనిలో నుండి నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాను కూడా సంగారెడ్డి జిల్లా వాసినని, అభివృద్ధిలో తాను కూడా ముందుంటానన్నారు. త్వరలోనే అందరి నాయకులతో, అధికారులతో సమావేశం నిర్వహించి రోడ్డు విషయంలో కాలనీ వాసుల మనోగతాన్ని వినిపించు చక్కని పరిష్కారాన్ని తెస్తానన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు తమ కాలనీల అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని ఎంపీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మధురానగర్,ఓడిఎఫ్ కాలనీల గౌరవాధ్యక్షుడు రాఘవేంద్రారెడ్డి, విట్టల్, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చరణ్, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ పట్లోళ్ల మల్లికార్జున పాటిల్, కాలనీ కౌన్సిలర్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇతర కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



- ఎమ్మెల్యే కాలె యాదయ్య

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సింగిడి): అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారిని ఎప్పుడు విస్మరించదని అన్నారు. ఈ నేపథ్యంలో నే స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా లభించే ఎలాంటి లబ్ధి నైనా వివక్షలేకుండా అందించడానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. నవాబుపేట మండలంలో జరిగిన ప్రతి అభివృద్ధిలో తన మార్క్ ఉందని గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజాసేవలో తరిస్తూ మండల ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి సమస్యపై అవగాహన కలిగి ఉండి వాటి పరిస్కారం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీధర్‌రావు, పీ ఎ సీ ఎస్ మాజీ చైర్మన్ రాంరెడ్డి, ఎ ఎంసి చైర్మన్ గీతాసింగ్, నాయకులు సుధాకర్ రెడ్డి, మాణిక్యం, బందయ్య గౌడ్, ఎక్బాల్, రెవిన్యూ అధికారులు మహ్మద్ ఆలీ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత గణపతుల ప్రతిష్ఠాపన అభినందనీయం

ఓల్డ్ ఎంఐజీ కాలనీలో గణేష్ మండపాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

నిమజ్జనోత్సవాల్లో భక్తులు, యువత తగిన జాగ్రత్తలు పాటించాలి

సింధు ఆదర్శ్ రెడ్డి పిలుపు



రామచంద్రపురం, సెప్టెంబర్ 26 (సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల్ పరిధిలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో 'శ్రీ గణేష్ యాత్' ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయక మండపాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా నిరంతరాయంగా సహజ మట్టితో పర్యావరణహిత వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు. కాలుష్య రహిత సమాజం కోసం, ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు చివరి ఘట్టానికి చేరుకున్నాయని, రాబోయే నిమజ్జన వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనే యువత, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు శాఖకు, స్థానిక యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె సూచించారు. పూజా కార్యక్రమాల అనంతరం మండపం ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, శ్రీనివాస్, సంపత్ గౌడ్, వినాయక్ రెడ్డి, రాకేష్ రెడ్డి, జమీర్, మిన్ను, కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

ఎమ్మెల్యే జిఎంఆర్

36 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పటాన్చెరు, సెప్టెంబర్ 26 (సింగిడి): పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 83 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 35 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీకాంత్ బాలరాజు, వెంకటేష్, హమీద్, మధు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో రూ. 3.25 లక్షలకు గణపతి లడ్డూ



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (సింగిడి): శ్రీ వేంకటేశ్వర కాలనీ పార్క్‌లో ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం 3.25 లక్షలకు దక్కించుకున్న మహారాజ్ చార్ట్ బండార్ దంపతులు. నార్సింగి సర్కిల్ నేక్నంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట భక్తుల కోలాహలం, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేలం పాటలో 'శ్రీ మహారాజా చాట్ బండార్' అధినేత విరూపాక్షం, ఆయన సతీమణి నర్మద దంపతులు రూ. 3,25,000/- వెచ్చించి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం, ఉత్సవ్ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లడ్డూను గెలుచుకున్న విరూపాక్షం-నర్మద దంపతులను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా సత్కరించి గణపతి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ... గణపతి లడ్డూ వేలంలో కాలనీ వాసులు, భక్తులు విశేషంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఉత్సవాల నిర్వహణ వల్ల కాలనీ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, భక్తి భావం మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, విశ్వనాథ్, జగదీష్, రాజా, నితీష్, ఉదయ్, శివ, ప్రవీణ్, చిన్న, చంద్రమౌళి, సమర రెడ్డితో పాటు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంద్రానగర్ కాలనీలో కన్నులపండువగా గణేష్ శోభాయాత్ర

డిజెలకు స్వస్తి.. కళాకారులకు ప్రోత్సాహం: బీఆర్ఎస్ యువనేత కోటి హర్ష

హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి



రామచంద్రపురం, సెప్టెంబర్ 26 (సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, రామచంద్రపురం మండలంలోని తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. కేహెచ్‌వై యువసేన ఆధ్వర్యంలో గత ఎనిమిదేళ్లుగా ఇక్కడ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 11వ రోజు స్వామివారి శోభాయాత్రను బీఆర్ఎస్ యువ నాయకుడు కోటి హర్ష ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ ఐకాన్ గూడెం విక్రమ్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ చైర్మన్ దేవేందర్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొనగా నిర్వాహకులు కోటి హర్ష వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. శోభాయాత్ర సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుంచి ప్రత్యేక కళాకారులను రప్పించి నిర్వహించిన డప్పు డోలు విన్యాసాలు, మహిళల కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తుల 'జై గణేశా' నామస్మరణలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ సందర్భంగా కోటి హర్ష మీడియాతో మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రావణ రాజ్యం పోయి కేసీఆర్ గారి రామరాజ్యం మళ్లీ రావాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతామని ధీమా వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజక వర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కులమతాలకు అతీతంగా 200లకు పైగా ఆలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణాలకు విశేష కృషి చేశారని, వారిని మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధ్వని కాలుష్యానికి కారణమయ్యే డిజెలను పూర్తిగా పక్కనబెట్టి, తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ కళాకారులను ప్రోత్సహించేందుకు డప్పు డోలు వంటి సంప్రదాయ వాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యువతకు అవకాశం ఇస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజాసేవలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. 24 గంటలూ ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కేహెచ్‌వై యువసేన సభ్యులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సింగిడి): కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే అత్యున్నత ప్రాధాన్యమని పరిగి శాసనసభ్యులు, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గం పరిధిలోని కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల్కచర్ల, చౌడపూర్ మండలాలకు చెందిన 68 మంది అర్హులైన లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఒక్కోలబ్ధిదారునికి రూ. 1,00,116 చొప్పున, మొత్తం రూ. 68,07,888 (అరవై ఎనిమిది లక్షల ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు) విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పలు సంక్షేమ పథకాలను నిబద్ధతతో అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులకు, పార్టీ నాయకులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలి

- అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సింగిడి): గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు. వికసిత భారత్ జి రామ్ జి వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక (విజిపిపి) రూపకల్పన, అమలుపై వికారాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక ఎంతో కీలకమని గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికలను రూపొందించాలన్నారు. గ్రామపంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికాబద్ధంగా చేపట్టడం ద్వారా గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ఎల్నినో ప్రభావం వల్ల వర్ష పాతం తక్కువగా ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని పంటల సాగుపై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వరి సాగును తగ్గించి ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివి జి రామ్ జి లో భాగంగా కూలీలకు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద నీటి కుంటల ఏర్పాటుకు ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ శిక్షణ కార్యక్రమంలో విజిపిపి ప్రణాళిక రూపకల్పన విధానంలో భాగంగా గ్రామస్థాయిలో అవసరాల గుర్తింపు, నీటి భద్రత, గ్రామీణ జీవనోపాధి, విపత్తుల నిర్వహణ, వివిధ శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో వేసిన పంట పొలాలు, గ్రామ చిత్రపటాల నమూనాలను అధికారులు, సర్పంచులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ముందస్తుగానే నమూనాలను రూపొందించుకొని అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, డిహెచ్ఎస్ఓ ఎంఎ సత్తార్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఉమేష్, అడిషనల్ డిఆర్డిఓ సత్తయ్య సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో సర్వం లంబోదరమయం

గణనాథుని దర్శించుకున్న జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి



జవహర్‌నగర్, సెప్టెంబర్ 26 (సింగిడి): పార్వతీ పుత్రుడు మూషిక వాహనుడు ఆదిమూల మహా గణపతి అనాథ రక్షకుడు ఆ కన్నెమూల మహాగణపతియే అని మేడ్చల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బృందావన్ కాలనీలో కాలనీవాసులు నెలకొల్పిన గణనాథున్ని శుక్రవారం బిఆర్ఎస్ శ్రేణులతో కలసి దర్శించారు. అనంతం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాల స్వీకరించారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడు ముల్లోకాల్లోనే శక్తివంతమైన దేవుడని ఆదిమూల మహాగణపతి ఆ గణనాథుని దర్శించుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయన్నారు. జవహర్ నగర్ ప్రజల మీద చల్లని చూపులు ఉండాలని ఆ లంబోధరున్ని కోరుకున్నట్లు తెలిపారు. సర్వవిజ్ఞాలకు అధిపతి అయిన గణపతి దేవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ నాయకులు, మేకల అయ్యప్ప, కూటి కంటి వెంకటేష్ గౌడ్, మూల సోమయ్య గౌడ్, పంతంగి సిద్ధులు యాదవ్, ప్రసాద్ గౌడ్, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ

- కుమార్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు..
- కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి



పటాన్చెరు, సెప్టెంబర్ 26 (సింగిడి): పటాన్చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు పరామర్శించారు. శ్రీకాంత్ గౌడ్ తండ్రి గడిల కుమార్ గౌడ్ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇస్నాపూర్‌లోని శ్రీకాంత్ గౌడ్ నివాసానికి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెళ్లారు. ముందుగా కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, కుమార్ గౌడ్ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

అనంతరం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గడీల కుమార్ గౌడ్‌ను పరామర్శించారు. ఇటీవల కుమార్ గౌడ్ తండ్రి గడిల ఈశ్వరయ్య గౌడ్ గారు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోనేమ్మ బస్తీలో ఘనంగా గణేష్ నవరాత్రి ముగింపు

- రూ.1.53 లక్షలకు తొలి లడ్డూ.. రూ.59 వేలు, రూ.30 వేలకు మరో రెండు
- చిన్నారుల నృత్యాలు.. డప్పులు, డ్యాన్సులతో హోరెత్తిన బస్తీ
- లడ్డూ విజేతలకు యూత్ అధ్యక్షుడు బాయికాడి వెంకటేష్ సత్కారం



పటాన్చెరు, సెప్టెంబర్ 26 (సింగిడి): గణేష్ నవరాత్రి ముగింపు వేళ గోనేమ్మ బస్తీ పండుగ శోభను సంతరించుకుంది. బస్తీలో తొలిసారిగా నిర్వహించిన గణేష్ లడ్డూ ప్రసాదం వేలం రికార్డు ధరలతో ఆకట్టుకుంది. గోనేమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో తొలి లడ్డూ రూ. 1,53,000లకు భాశెట్టి ఆదిత్య దక్కించుకున్నారు. రెండో లడ్డూను నాయి కోటి, సాయి కిరణ్ రూ. 59,000లకు, మూడో లడ్డూను పోచారం మనోజ్ రూ. 30,000లకు సొంతం చేసుకున్నారు. వేలం సందర్భంగా భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో బస్తీలో సందడి నెలకొంది. లడ్డూ వేలం ప్రారంభం నుంచి భక్తుల్లో ఉత్కంఠ నెలకొంది. ధరలు పెరుగుతూ పోవడంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు. తొలి లడ్డూకు రూ. 1.53 లక్షల ధర పలకడంతో నిర్వాహకులు, బస్తీ పెద్దలు, యూత్ సభ్యులు చప్పట్లతో అభినందించారు. నవరాత్రి ముగింపు సందర్భంగా గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి బస్తీ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. చిన్నారుల నృత్యాలు, యువత డ్యాన్సులు, డప్పుల మోతతో గోనేమ్మ బస్తీ మార్మోగింది. మహిళలు, యువత, చిన్నారులు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని మరింత వైభవంగా మార్చారు. ఊరేగింపు అనంతరం గణనాథుడిని తిమ్మక్క చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన భాశెట్టి ఆదిత్య, నాయి కోటి--సాయి కిరణ్, పోచారం మనోజ్‌లను గోనేమ్మ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బాయికాడి వెంకటేష్ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విజేతలకు అభినందనలు తెలిపి గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో బస్తీ వాసులు, బస్తీ పెద్దలు, వివిధ కుల సంఘాల సభ్యులు, యువత సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించారు. తొలిసారిగా నిర్వహించిన లడ్డూ వేలంలో రికార్డు ధరలు పలకడం, చిన్నారులు--యువత ఉత్సాహంగా పాల్గొనడం, బస్తీ మొత్తం పండుగ వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరగడం గోనేమ్మ బస్తీ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఎడిటోరియల్

Editorial

డిజిటల్ ఎజెండా, కృత్రిమ మేధలతో పర్యాటకం కొత్త పుంతలు

(27 సెప్టెంబర్ "ప్రపంచ పర్యాటక దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ వచ్చే ఏడాది నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు, అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో, వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకుకనుల విందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థిక పరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభిభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌళిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నది. "2024 ట్రావెల్ టూరిజం అభివృద్ధి సూచిక" ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారత దేశ స్థానం 54గా నమోదు అయ్యింది.

సమ్మిళిత సుస్థిరాభివృద్ధికి పర్యాటక పరిశ్రమ:

పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దినదినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులను ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి "యూఎన్ వరల్డ్ టూరిజమ్ ఆర్గనైజేషన్" చొరవతో, ఆ సంస్థ ఏర్పడిన రోజును గుర్తించి ప్రతి ఏట 27 సెప్టెంబర్ రోజుల "ప్రపంచ పర్యాటక దినోత్సవం" నిర్వహించడం జరుగుతున్నది. స్వతంత్ర భారతంలో "ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం" అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పూట వేయాలని భావించి ప్రతి ఏట 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినం పాటించడం జరుగుతోంది. ప్రపంచ పర్యాటక దినం-2026 ఇతివృత్తంగా "డిజిటల్ ఎజెండా, కృత్రిమ మేధతో పర్యాటకాన్ని పునర్-రూపకల్పన (డిజిటల్ ఎజెండా అండ్ ఏఐ టి రీడిజైన్ టూరిజం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్ని వర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది.

భారత్‌లో విస్తరిస్తున్న పర్యాటక పరిశ్రమ:

2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127 బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది రూ:21 ట్రిలియన్లు జిడిపీకి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65 శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్నాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి. వైవిధ్యభరిత భారతంలో తాజ్‌మహల్, అజంతా ఎల్లోరా గుహలు, మహాబలిపురం, హంపీ, హవా మహల్, ఆగ్రాఫోర్ట్, చార్మినార్ లాంటి ప్రధాన ప్రదేశాలతో పాటు పుష్కర ఫేర్లు, తాజ్ మహోత్సవ్, సూరజ్ కుండ్ మేళా, కుంభ మేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజుల మహా కుంభ మేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరు అవుతారని అంచనా వేశారు. వీటికి తోడుగా అందమైన బీచ్‌లు, హిల్ స్టేషన్స్, అద్భుత వారసత్వ కట్టడాలు, సుందర సహజ ప్రకృతి కమనీయాలు, మనసును మెప్పించే బ్యాక్‌వాటర్ అలలు, ఆధ్యాత్మిక కేంద్రాలు దేశ పర్యాటక పరిశ్రమకు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయి.

భారత పర్యాటక మంత్రిత్వ శాఖ చొరవ:

భారత ప్రభుత్వం, పర్యాటక మంత్రిత్వ శాఖ నేతృత్వంలో పలు పర్యాటక ప్రోత్సాహక పథకాలను ప్రకటిస్తూ, ఆచరణలో పెట్టడంతో ఈ రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటున్నది. మౌళిక వసతుల కల్పన, సేవల విస్తరణ, దేశ విదేశీ పర్యాటకాలను ఆకర్షించడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి "ఇంక్రెడిబుల్ ఇండియా 2.0", "స్వదేశీ దర్శన్ పథకం", "దేఖో అప్నా దేశ్", "ప్రసాద్? స్కీమ్", "నిచే టూరిజం", "ఈ-విసా సౌకర్యం", "జిఎస్‌టి తగ్గింపు", "నిధం డిజిటల్ పథకం" లాంటివి ఆచరణలో పెట్టబడినవి.

ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌళిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించి "మేరా భారత్ మహాన్" అంటూ నినదిద్దాం, భరతమాత సౌందర్యాన్ని ఇనుమడింపజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నదులతోనే జీవులు, జలం, అడవులు

(27 సెప్టెంబర్ "ప్రపంచ నదుల దినోత్సవం" సందర్భంగా)



భూగ్రహ జీవనాడులుగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం ఏరులై పారుతూనే ఉన్నాయి. పర్యావరణంలో అతి ప్రధానమైన వనరులుగా జీవ నదులు ప్రాణికోటికి విశిష్ట సేవలను అందిస్తున్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్య నదులు ధరణికే ప్రాణమిచ్చే వరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీ తీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతో పాటు సంరక్షణ భాద్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారత దేశ పుణ్య భూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదారి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి.

నదీజలాల ప్రాధాన్యం:

నదీజలాలు పరమ పవిత్రం, దైవంతో సమానం. నదీజలాలు ఒక సాధారణ సహజ వనరులు మాత్రమే కాదని, అవి ప్రకృతి బహుకరించిన ప్రాణాలు నిలిపే పవిత్ర సంపద అని నమ్మాలి. ఏ దేశంలోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జల శక్తి మంత్రిత్వ శాఖ'ను కూడా ఏర్పాటు చేసి పలు నదుల పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా మంచి నీటి వనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83 శాతం వరకు కనుమరుగు అయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞానికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తల నొప్పి, నదీజలాల దుర్వినియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, ప్రణాళిక రహిత పట్టణీకరణ, నదీజలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదీజలాలు పలుచబడడం లేదా గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది.

ఆరోగ్యకరమైన నదులు, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు:

నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1980 నుంచి ప్రతి ఏట సెప్టెంబర్ నాలుగవ ఆదివారం, అనగా 27 సెప్టెంబర్ 2026 రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ నదుల దినం" లేదా "వరల్డ్ రివర్స్ డే" వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2026 ప్రపంచ నదుల దినం ఇతివృత్తంగా "నదులు లేనిదే అడవులు, నీరు, జీవరాశులు లేవు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటి కాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధ జలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవవైవిధ్యాలను కాపాడడం లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జరజరా వాగులై, ఏరులై, నదులై నవ్వుతూ ప్రవహిస్తాయి.

భూమిని ఒక పవిత్ర సహజ పుట్టినిల్లుగా చూసుకోవడం మనందరి కనీస కర్తవ్యం. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యతతో మానవ హారం పడితేనే శుద్ధ నదీజలాల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళి మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీజలాలు మానవ జాతికే కాకుండా జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. ప్రపంచ నదుల దినం వేదికగా నదీ జలాల శుద్ధి, అక్రమ డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, నదుల అంశంలో పోటీల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు లాంటివి పెద్ద ఎత్తున నిర్వహించి రాబోయే తరానికి సరైన తాగు నీటి వనరులను అమూల్య బహుమతులుగా అందిద్దాం, పవిత్ర నది మాతలకు నిత్యం ప్రణమిల్లుదాం.

కెప్టెన్ డాక్టర్:
బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రాచీన చారిత్రక సాక్ష్యాల ఆత్మఘోష

సెప్టెంబర్ 27... ప్రపంచ పర్యాటక దినోత్సవం

అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమై యున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్ట మొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం.

కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.



క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చిత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజా ప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్చామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు



చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యథార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరో వైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించు కోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు



మానకొండూర్, సెప్టెంబర్26(సింగిడి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 30న చేపట్టనున్న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటనను విజయవంతం చేయాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై చర్చించారు. ఈ నెల 30న కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన అనంతరం నేరుగా సిరిసిల్లకు వెళ్లనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సిరిసిల్ల పర్యటనను పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున, అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మానకొండూర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అన్ని విభాగాల నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులను సీఎం సభకు తరలించాలని ఎమ్మెల్యే కోరారు. మండలాల వారీగా సమన్వయం చేసుకుంటూ పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు సీఎం సభకు హాజరయ్యేలా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.

గొల్ల కురుమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- రూ.13కే గొర్రె, మేకకు బీమా, రుణమాఫీకి చర్యలు
- మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్



కరీంనగర్, సెప్టెంబర్26(సింగిడి): గొల్ల కురుమల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్‌లోని పద్మనగర్ ఇందిరా గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల బీమా పథకాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, ఏడాదికి కేవలం రూ. 13 చెల్లిస్తే ఒక గొర్రె లేదా మేకకు బీమా చేయించుకోవచ్చని, మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వలస వెళ్లి జీవాలను మేపే పెంపకందారులకు ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వారికి కూడా బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గొర్రెల పెంపకందారుల రుణమాఫీకి చర్యలు చేపడతామని, అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణలో గొర్రెలు, మేకల ఉత్పత్తిని పెంచి పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని, భావితరాల అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,.. బడుగు, బలహీన వర్గాలు, కులవృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కులవృత్తిదారులకు 55 ఏళ్లకే పింఛన్ అందించే అంశాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల బీమా కల్పించే ఇందిరమ్మ బీమా పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. గొర్రెల పెంపకానికి ప్రభుత్వ ఖాళీ స్థలాలను సహకార సంఘాలకు కేటాయించాలని కోరారు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రుణాల మాఫీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, కరీంనగర్‌లో టోకు మాంసం విక్రయాల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ కె. సరిత తిరుపతయ్య మాట్లాడుతూ,.. పెంపకందారుల వృత్తిపరమైన, సామాజిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని, బీమా పథకాన్ని ప్రతి పెంపకందారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, పశుగణ అభివృద్ధి చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్, పశుసంవర్ధక శాఖ ఎండీ సుబ్బారాయుడు, జేడీ లింగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ సూడా చైర్మన్ కోమిటి రెడ్డినరేందర్ రెడ్డి,రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్,జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు బాషవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

వెట్టి చాకిరి పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి పోరాటం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



జమ్మికుంట, సెప్టెంబర్ 26 (సింగిడి) : తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయని పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ లో గల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు పెత్తందారి దోపిడీ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. భూమి కోసం ఆత్మగౌరవం కోసం అనగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమని అన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలవంచకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు రజక సంఘం నాయకులు వరంగంటి సదానందం బూరుగుపల్లి రాము గంగారపు శ్రీకాంత్ రజక సంఘం నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి
నేటి తరానికి ఆదర్శం

భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి

మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



కరీంనగర్, సెప్టెంబర్ 26(సింగిడి): తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు చిరస్మర ణీయమని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆమె విగ్రహానికి మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, దొరల పాలన, వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ ధైర్యంగా పోరాడారని కొనియాడారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,మాజీ సూడా చైర్మన్ కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తకొండ రాజయ్య, పూసాల శ్రీకాంత్, బుక్కురి శివకృష్ణ, పూసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

మన్మోహన్ సింగ్ సేవలను స్మరించుకున్న

డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, సెప్టెంబర్ 26(సింగిడి): మాజీ ప్రధాని, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థకు నూతన దిశానిర్దేశం చేసిన మహనీయుడని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్‌లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, 1991లో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి మార్గం సుగమం చేశాయని అన్నారు. పదేళ్లపాటు ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.సమాచార హక్కుచట్టం, ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, పథకాలు ఆయన హయాంలో అమలులోకి వచ్చాయని తెలిపారు. నిరాడంబరత, నిజాయితీ, నిబద్ధతకు మన్మోహన్ సింగ్ ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సర్దార్ అమన్‌జిత్ సింగ్, కాడే శంకర్, కుంభాల రాజ్‌కుమార్, అయోధ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని చాకలి ఐలమ్మ

వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి పోరాటం

మహిళల్లో ఆత్మగౌరవం, ధైర్యాన్ని నింపిన ఐలమ్మ

మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని



జమ్మికుంట, సెప్టెంబర్ 26 (సింగిడి): తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ నిలబడటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రజల్లో చైతన్యం పెరగడానికి దోహదపడిందన్నారు. తనకు ఎదురైన అన్యాయాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాన్య ప్రజల హక్కుల సమస్యగా భావించి పోరాడిన ఆమె జీవితం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మహిళలు కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించగలరని, హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో చాటిచెప్పారని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జనార్దన్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్, రామారావు లక్ష్మణ్‌తో పాటు రజక సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన ధీర వనిత

బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్



కరీంనగర్, సెప్టెంబర్26(సింగిడి): తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆమె విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి మహిళా లోకానికి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విబేధాలు వీడి సమన్వయంతో పనిచేయండి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, సెప్టెంబర్26(సింగిడి): గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గ్రామాల అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజీవ్ మల్హోత్ర అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టే ముందు ఆయా పంచాయతీల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.కేవలం ఆర్భాటం కోసం పనులు చేపట్టి భవిష్యత్తులో పంచాయతీలపై ఆర్థిక భారం పడేలా చేయవద్దన్నారు. గతంలో కొందరు సర్పంచులు హంగులు, ఆర్భాటాల కోసం చేపట్టిన పనుల నిర్వహణ ప్రస్తుతం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు భారంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సూచించారు.

పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తొలి విడతలో మానకొండూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా స్కూల్ మంజూరైందని, తిమ్మాపూర్ మండల పరిధిలోని యాదవులపల్లిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపర్చేందుకు సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సర్పంచులు తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల పరిస్థితి, పాఠశాల నిర్వహణపై ఆరా తీయాలని అన్నారు. సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 45 మంది లబ్ధిదారులకు తిమ్మాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని అల్గునూరు, కొత్తపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, మొగిలిపాలెం, నల్లగొండ, నేదునూరు, నుస్తులాపూర్, పర్లపల్లి, పోలంపల్లి, పోరండ్ల, రేణికుంట, తిమ్మాపూర్, వచ్చు నూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఏపీఎం సంపత్, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి,ట్రాన్స్‌కో ఏఈ ఖాసీం, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ముమ్మరంగా నిమజ్జన వ్యర్థాల తొలగింపు

చింతకుంట కాలువను పరిశీలించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్26(సింగిడి): వినాయక నిమజ్జనం అనంతరం నీటి వనరుల్లో పేరుకుపోయిన విగ్రహాల శకలాలు, ఇతర వ్యర్థాల తొలగింపు పనులను కరీంనగర్ నగరపాలక సంస్థ వేగవంతం చేసింది. చింతకుంట కాలువ, కొత్తపల్లి, మానకొండూర్ నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది, యంత్రాలతో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి శనివారం చింతకుంట కాలువ నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి వ్యర్థాల తొలగింపు, పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.మేయర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జన వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామని తెలిపారు. చింతకుంట కాలువతో పాటు కొత్తపల్లి, మానకొండూర్ ప్రాంతాల్లో సిబ్బందిని ఏర్పాటు చేసి యంత్రాల సహాయంతో విగ్రహాల శకలాలు, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నట్లు చెప్పారు. సేకరించిన వ్యర్థాలను వాహనాల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించి, నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా, నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా వ్యర్థాల తొలగింపును త్వరగా పూర్తి చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు.. ప్రథమ లక్ష్యం

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

ఫ్రెషర్స్ డేలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, సెప్టెంబర్ 26 (సింగిడి) : తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ ఉన్నత లక్ష్యాలే లక్ష్యంగా విద్యార్థులు తమ జీవితాలను మలుచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య మీ భవిష్యత్తుకు మార్గదర్శకమని ఇక్కడ వేసే అడుగు జీవితానికి ముందడుగు లాంటిదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా పాఠ్యాంశాలపై దృష్టి సారించి ప్రతిభావంతులుగా తయారు కావాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థులు వివిధ రకాల వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాకాకుండా ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో నడుస్తూ క్రమబద్ధమైన ప్రణాళికతో చదువుకొని భారత పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్కులు రావడం వల్ల ఇంటర్మీడియట్ విద్యకు అత్యంత ప్రాధాన్యత నెలకొందని ఈ ఇంటర్ విద్యనే ఆధారంగా చేసుకుని సీట్లు కేటాయించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎం కుమార్, శశిధర్ శర్మ,సుగుణ, జ్యోత్స్నదేవకి,తిరుపతి, విశ్వనాథ్ రెడ్డి,మహేశ్, ప్రభాకర్,రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం కోసం వినతి

• సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

హన్మకొండ, సెప్టెంబర్ 26 (సింగిడి): వరంగల్ అభివృద్ధిలో భాగంగా కాకతీయ యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు పీఎం-ఉషా పథకం కింద ప్రతిపాదించిన నిధులను కేంద్రం నుంచి త్వరగా మంజూరు చేసి విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి కోరారు. విశ్వవిద్యాలయంలో విద్యా, పరిశోధన, మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. పురావస్తు మ్యూజియానికి రూ. 10 కోట్లు,వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి రూ. 10 కోట్లు మంజూరు చేయించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని కోరారు. 1991లో ఏర్పాటు చేసిన ప్రస్తుత మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త మ్యూజియం భవన నిర్మాణం 2023 మేలో పూర్తయినప్పటికీ కళాఖండాల తరలింపు, పరిరక్షణ, ప్రదర్శన వసతులు, భద్రత, వాతావరణ నియంత్రణ తదితర పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. 2026--31కు సంబంధించిన సవరించిన మ్యూజియం గ్రాంట్ పథకం మార్గదర్శకాలు వెలువడిన అనంతరం ప్రతిపాదన సమర్పించాల్సి ఉన్నందున, ఆ



మేరకు కేంద్రంతో సమన్వయం చేయాలని కోరారు.

వరంగల్‌లో నైలిట్ కేంద్రం

వరంగల్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మాత్రమే ఉన్న ఈ సంస్థకు వరంగల్‌లో కేంద్రం ఏర్పాటు చేస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఏ ఐ సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ తదితర రంగాల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ, ధ్రువపత్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీంతో పాటువరంగల్‌లో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు, నైపుణ్యం కలిగిన యువత, ఎంఎస్ఎంఈలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. టూల్ అండ్ డై డిజైన్, సీఏడీ/సీఏఎం, సీఏన్‌సీ మిషనింగ్, మౌల్డ్ తయారీ, ప్రెసిషన్ ఇంజినీరింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్, 3డీ ప్రింటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించడంతో పాటు స్థానిక పరిశ్రమలకు సాంకేతిక సహకారం లభిస్తుందని వివరించారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖతో సంప్రదించి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి

వరంగల్‌లో ప్రస్తుతం ఉన్న పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం స్థానంలో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2017 మార్చి 29న ఏర్పాటు చేసిన పీ ఓ పీ ఎస్ కే ద్వారా ప్రాంత ప్రజలకు సేవలు అందుతున్నాయని, పాస్‌పోర్ట్ సేవలకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. తత్కాల్ పాస్‌పోర్ట్ సేవల కోసం కరీంనగర్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వరంగల్-హనుమకొండ-కాజీపేట త్రినగర ప్రాంతంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు ప్రయోజనం చేకూరేలా తగిన మౌలిక వసతులు, సిబ్బందితో పూర్తి స్థాయి పీ ఎస్ కే ఏర్పాటు చేయాలని కేంద్ర విదేశాంగ శాఖతో మాట్లాడాలని ముఖ్యమంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ ప్రాంత విద్యార్థులు, యువత, పరిశోధకులు, ప్రజలకు మెరుగైన విద్య, నైపుణ్య, సాంకేతిక, కేంద్ర ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కాకతీయుల చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించే చర్యలకు కేంద్ర సహకారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చొరవ చూపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారితో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రస్తావించిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. ఆయా ప్రతిపాదనలపై సంబంధిత శాఖలతో చర్చించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీకావ్య వెల్లడించారు.

ఘనంగా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మొదటి మహాసభ

పాల్గొన్న ఉప సర్పంచ్‌లు



మానకొండూర్, సెప్టెంబర్26(సింగిడి): స్థానిక ఇందిరా భవన్‌లో కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మొదటి జిల్లా మహాసభ అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించబడింది. గొర్రెల పెంపకందారుల హక్కుల సాధన, వారి ఆర్థికాభివృద్ధి, సహకార సంఘాల బలోపేతమే ధ్యేయంగా ఈ మహాసభ సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘం బలోపేతానికి తమ మద్దతును ప్రకటించారు. ఈ మహాసభలో స్థానిక గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొని, గొర్రెల పెంపకందారుల సమస్యలపై గళం విప్పారు. ముఖ్యంగా రంగపేట గ్రామ ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య, లలితాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ చైర్మన్ సరిత యాదవ్ కు పూలగుచ్ఛం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గొర్రెల పెంపకందారుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకార సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సంఘం ప్రయోజనాలు అందేలా చూడాలని వారు ఈ సందర్భంగా కోరారు. గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ మహాసభలో జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ప్రతినిధులు, వివిధ మండలాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్, సెప్టెంబర్ 26(సింగిడి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం భూస్వామ్య శక్తులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయ కమని, మహిళా చైతన్యం, ఆత్మగౌరవానికి ఆమె ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆమె ఆశయాలను, పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ వెంకటరమణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు కమిషనరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్



భూపాలపల్లి, సెప్టెంబర్ 26 (సింగిడి): తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టాలని పద్మశాలి సంఘం జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ సేవలు చిరస్మరణీయంగా నిలిపేలా కొండా లక్ష్మణ్ బాపూజీ విమానాశ్రయంగా నామకరణ చేయాలని కోరారు. ఈనెల 27న బాపూజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలు, తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా బాపూజీ చాటి చెప్పారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహావీడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభిస్తుందని వారు అన్నారు.

పీఏసీఎస్‌లో అవకతవకలపై విచారణ జరపాలి

మంత్రి తుమ్మలకు ఫోన్‌లో వివరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఆలేరు, సెప్టెంబర్ 26 (సింగిడి): యాదగిరిగుట్ట పీఏసీఎస్‌లో రైతులకు సంబంధించిన ఎరువుల బస్తాల వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసి వ్యవహారాన్ని వివరించారు. పీఏసీఎస్‌లో సుమారు 420/2020 బస్తాలు, 700 బస్తాల యూరియాకు సంబంధించి దాదాపు రూ.23 లక్షల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి, రికార్డులు, ఎరువుల నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించి వారం రోజుల్లో సమగ్ర విచారణ పూర్తి చేయాలని కోరారు. రైతులకు సంబంధించిన వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు జరిగినా వాటిని వెలికితీసి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బీర్ల అయిలయ్య అన్నారు. విచారణలో అధికారులు, నాయకులు లేదా ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉన్నట్లు తేలితే బాధ్యత వహించడంతో పాటు, రైతులకు నష్టం జరిగితే సంబంధిత మొత్తాన్ని తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి అవకతవకలను సహించేది లేదని, ఈ వ్యవహారంపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను నిగ్గుతేల్చాలని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.

పీఎం శ్రీ విద్యార్థులకు నిఘంటువులు

హన్మకొండ, సెప్టెంబర్ 26 (సింగిడి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు భాషా నైపుణ్యంపై పట్టు సాధించాలనే దిశగా ప్రభుత్వ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు (బైలింగ్వల్ లాంగ్వేజ్ లో)ద్విభాషా నిఘంటువులు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ సమగ్ర శిక్ష నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులను ఇప్పటికే ఆయా జిల్లాల్లల విద్యాశాఖ అధికారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిసింది. ఈ టెండర్ ద్వారా కానీ జిల్లా స్థాయి కమిటీ విధానం ద్వారా కానీ నిఘంటువుల కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.



సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

• 30న నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

• భద్రత, పార్కింగ్, ప్రోటోకాల్‌పై ప్రత్యేకదృష్టి

కరీంనగర్, సెప్టెంబర్ 26(సింగిడి): ఈ నెల 30న కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వాహనాల నిలుపుదల, ధ్వని వ్యవస్థ, విలేకరుల గ్యాలరీ తదితర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ



కార్యక్రమం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రవేశ మార్గాలు, వాహనాల నిలుపుదల ప్రాంతాలు, ప్రజలు గుమిగూడే ప్రదేశాల్లో క్రమబద్ధమైన భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో పాటు అలంకరణ, విద్యుత్, వెలుగుల ఏర్పాటు, ధ్వని వ్యవస్థ, విలేకరుల గ్యాలరీ తదితర అంశాలపై అధికారులు సమీక్షించారు. ప్రతి నోడల్ అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించి, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, పోలీసు అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జమ్మికుంట, సెప్టెంబర్ 26 (సింగిడి) : వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ , కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి ని నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు, ఆమె ధైర్యసాహసాలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన త్యాగాలు అందరికీ ఆదర్శప్రాయమని, ఆమె స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, ఏఈ వికాస్, టీపీఎస్వీ రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, రజక సంఘం నాయకులు వి సదానందం, ఓజ్జా శ్రీనివాస్, పూసాల శ్రీనివాస్, రాము, మల్లికార్జున్, రామచందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

• భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు..

• ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు

చింతపల్లి, సెప్టెంబర్ 26 (సింగిడి): మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద వర్తక సంఘం, శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహ నిమజ్జన శోభాయాత్రను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, శోభాయమానంగా నిర్వహించారు. గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎక్స్‌రోడ్డు పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. స్వామివారి ఊరేగింపు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథాన్ని వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అలంకరించిన రథంపై కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భజనలు, భక్తిగీతాలు, డప్పు వాయిద్యాల నడుమ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, కేరింతలు కొడుతూ శోభాయాత్రలో పాల్గొన్నారు.



దీంతో ఎక్స్‌రోడ్డు నుంచి నిమజ్జన ప్రదేశం వరకు పండుగ వాతావరణం నెలకొంది.

వేలంపాటలో లడ్డూలకు భారీ ధరలు:

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో స్వామివారి ప్రసాదాలకు భక్తులు పోటీపడి ధరలు పలికారు. స్వామివారి పెద్ద లడ్డూను సముద్రాల నగేష్ రూ. 2,51,000కు, చిన్న లడ్డూను కళ్ళం రమేష్ రూ. 1,50,000కు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి రూపాయల హారాన్ని సయ్యద్ సలీం పాషా రూ. 81,000కు వేలంలో దక్కించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున వేలంపాటలో పాల్గొనడంతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది.

దాతలకు ఘన సన్మానం:

గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత చెట్లపల్లి హరిప్రసాద్, చిన్న విగ్రహ దాత సుంకోజు సాయి చారితో పాటు ఉత్సవాల నిర్వహణకు విరాళాలు అందించిన దాతలను శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు దాతలు అందించిన సహకారాన్ని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ రెహానా సిద్దిక్ బాబా, పందుగుల శ్రీనివాస్ గౌడ్, తేలుకుంట్ల వెంకన్న, విగ్రహాల దైవాచారి, పందుగుల చంద్రకాంత్, సాయికుమార్, అభిరామ్, ఆకాష్, రోహిత్ ,ప్రశాంత్, అజయ్,తదితరులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గణనాథుడి నామస్మరణల మధ్య నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది.

పేద కుటుంబాలకు రేషన్‌కార్డు భరోసా

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు, సెప్టెంబర్ 26 (సింగిడి): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో రేషన్‌కార్డులు కీలకమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేందుకు కీలకగుర్తింపు పత్రంగా ఉపయోగప డుతుందని తెలిపారు. రేషన్ కార్డు చేతిలో ఉంటే ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా పేద కుటుంబాల్లో కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మందికి ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 15లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 62 లక్షల మందికి ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రయోజనం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి ప్రజా



ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని బీర్ల ఐలయ్య తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హామీలను పక్కనపెట్టి కేసుల పేరుతో కాలయాపన

రేవంత్ ప్రభుత్వానిది మళ్లింపు రాజకీయాలే..

బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు విమర్శ



కరీంనగర్, సెప్టెంబర్ 26(సింగిడి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పక్కన పెట్టి కేసులు, విచారణల పేరుతో కాలయాపన చేస్తోందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఆరోపించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంపై గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలపై అధికారంలోకి వచ్చిన తర్వాత కేసులు నమోదు చేయడం మినహా చెప్పుకోదగ్గ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పథకం, ఫార్ములా ఈ-కార్ రేసింగ్, ఓఆర్ఆర్ టెండర్ తదితర అంశాల్లో ఇప్పటివరకు జరిగిన చర్యలు, కేసుల పురోగతిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం చేసుకుని కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని, మళ్లింపు రాజకీయాలకు స్వస్తి పలికి ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రవీణ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎన్ఎస్‌యూఐ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా సుఫియాన్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

ఎం.డి. సుఫియాన్



కరీంనగర్, సెప్టెంబర్26(సింగిడి): ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి ఆదేశాల మేరకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎం.డి. సుఫియాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సుఫియాన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల ప్రకాష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆకుల ఉదయ్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో నిర్వర్తిస్తానని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని సుఫియాన్ పేర్కొన్నారు.

ఆరోగ్యానికి బెస్ట్ ఫుడ్ నల్ల

వండేటప్పుడు ఆ ఒక్క తప్పు మాత్రం చేయొద్దు.



తెలుగు వంటకాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాన్-వెజ్ వంటకాలలో.. ఎప్పుడు చికెన్, మటన్ వంటివే కాకుండా, కొత్త రుచులను ఆస్వాదించాలనుకునే వారికి "నల్ల కూర".. అంటే గోట్ బ్లడ్ కర్రీ ఒక అద్భుతమైన ఎంపిక.. అలాగే దీనిలోని పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.. మటన్ నల్ల (మేక రక్తం) లో ఐరన్, ప్రోటీన్లు, విటమిన్ బి12, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనతను నివారించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, కండరాల నిర్మాణంలో సహాయపడుతుంది. అయితే, దీనిని తినే ముందు శుభ్రంగా కడిగి, బాగా వేయించి (ఫ్రై) తినడం ముఖ్యం అంటున్నారు ఆరోగ్య నిపుణులు..



వాస్తవానికి ఆదివారం అనే కాకుండా.. చాలా సందర్భాల్లో ఇంట్లో నాన్-వెజ్ వంటకాలు ఉండాల్సిందే. ఈ సారి, సరికొత్త రుచిని, అలాగే ఆరోగ్య ప్రయోజనాలను అందించే మేక నల్ల కూర సంప్రదాయ పద్ధతిలో ఎలా తయారు చేయాలో వివరంగా తెలుసుకుందాం..

కావాల్సిన పదార్థాలు:

నల్ల (మేక రక్తం) – సుమారు 500 గ్రాములు

ఉల్లిపాయలు – 2 పెద్దవి (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి – 3-4 (నిలువుగా చీల్చాలి), ఎండుమిర్చి – 2-3 (తుంచి పెట్టుకోవాలి), అల్లం – 1 చిన్న ముక్క, వెల్లుల్లి – 4-5 రెబ్బలు, ఉప్పు – రుచికి సరిపడా, కారంపొడి – 2 టేబుల్ స్పూన్స్, పసుపు – 1 టేబుల్ స్పూన్, ఇంట్లో తయారుచేసిన గరం మసాలా – 1 టేబుల్ స్పూన్, కరివేపాకు – 1 రెమ్మ, కొత్తిమీర – కొద్దిగా (గార్నిష్ కోసం, నూనె – తగినంత

తయారీ విధానం:

శుభ్రపరచడం: ముందుగా, నమ్మకమైన షాప్ నుండి తెచ్చుకున్న నల్ల (మేక రక్తాన్ని) ను శుభ్రంగా కడగాలి. ముందు, వెనక బాగా నీట్ గా కడిగి, ఒక గిన్నెలోకి తీసుకుని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ముక్కలు మరీ చిన్నవి కాకుండా మీడియం సైజులో ఉండేలా చూసుకోవాలి.

అల్లం-వెల్లుల్లి పేస్ట్:
మిక్సీలో నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక చిన్న అల్లం ముక్క వేసి, కొద్దిగా నీరు పోసి మెత్తగా గ్రైండ్ చేసి పేస్ట్ సిద్ధం చేసుకోవాలి.

వేయించుట:
ఇప్పుడు పొయ్యిపై ఒక కడాయి పెట్టి, నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక, చిన్నగా కట్ చేసుకున్న ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, ఎండుమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు బాగా వేయించాలి.

మసాలా దినుసులు:
అందులోనే ఒక టేబుల్ స్పూన్ పసుపు వేసి కలుపుకోవాలి. తర్వాత, ఇందాక మిక్సీ పట్టుకున్న అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను వేసి, పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించాలి.

కారం, గరం మసాలా:
ఆ తర్వాత రెండు టేబుల్ స్పూన్స్ కారం, ఇంట్లో తయారుచేసిన గరం మసాలా ఒక టేబుల్ స్పూన్ వేసి, అడుగంటకుండా జాగ్రత్తగా చిన్న చిన్నగా కలుపుకోవాలి.

నల్ల ముక్కలను కలుపుట:
ఇప్పుడు, ముక్కలుగా చేసి పెట్టుకున్న నల్లని ఈ మసాలా మిశ్రమంలో వేసి బాగా కలుపుకోవాలి. నల్ల నుండి సహజంగా నీరు వస్తాయి. ఆ నీరంతా పూర్తిగా ఇంకిపోయే వరకు ఉడకనివ్వాలి. ఈ ప్రక్రియలో నల్ల ముక్కలు మసాలాతో కలిసి చక్కగా ఉడుకుతాయి.

నీరంతా ఇంకిపోయి, నల్ల కూర పొడిగా మారిన తర్వాత, ఒక రెమ్మ కరివేపాకు వేసి బాగా కలపాలి. చివరిగా, కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి కలిపి దించేసుకోవాలి.

ఇంతటితో రుచికరమైన గోట్ బ్లడ్ కర్రీ, అంటే నల్ల కూర సిద్ధం. ఈ నల్ల కూరను వేడి వేడి అన్నం, రొట్టెలు, చపాతీలతో తింటే దాని రుచి అద్భుతంగా ఉంటుంది. కొత్త రుచులను కోరుకునే వారికి, సంప్రదాయ వంటకాలను ఇష్టపడే వారికి ఈ వంటకం ఒక చక్కని ఎంపిక.. ఇంకెందుకు ఆలస్యం.. మీరు కూడా ఈసారి ఈ నల్ల కూరను ప్రయత్నించి చూడండి.

అయితే.. నల్లా ఫ్రెష్‌గా ఉంటేనే బాగుంటుంది.. నిల్వ ఉన్న పదార్థాలను అస్సలు తినవద్దు.. తెచ్చుకోవద్దు.. అలాంటివి తినడం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది.

కేవలం ఐదేళ్లలో లక్ష‌ను రూ. 40 లక్షలుగా మార్చిన స్టాక్..!



స్టాక్ మార్కెట్‌లోని ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ మల్టీబ్యాగర్ స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. కానీ అలాంటి స్టాక్‌లను కనుగొనడం చాలా కష్టమైన పని. అందుకే ఒక స్టాక్ మల్టీబ్యాగర్‌గా మారకముందు దాని గురించి పెద్దగా చర్చ జరగదని మీరు గమనించే ఉంటారు. కానీ అది భారీ రాబడులు ఇచ్చినప్పుడు ఆ స్టాక్ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంది. అప్పుడు మనం దానిని మల్టీబ్యాగర్ అని పిలవడం ప్రారంభిస్తాము. ఈరోజు చర్చిస్తున్న స్టాక్‌లో మీరు ఐదు సంవత్సరాల క్రితం రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఆ పెట్టుబడి విలువ ఈరోజు రూ. 40 లక్షలకు పైగా ఉండేది.

రూ. 2 షేరు రూ. 80 దాటింది:

మల్టీబ్యాగర్ స్టాక్ మాగ్నస్ స్టీల్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్. దీని షేర్లు మల్టీబ్యాగర్ రాబడులను అందించాయి. కేవలం గత సంవత్సరంలోనే 800% రాబడిని ఇచ్చాయి. అంటే ఇది కేవలం ఒక సంవత్సరంలోనే తన విలువను ఎనిమిది రెట్లు పెంచుకుంది. అదే సమయంలో ఐదేళ్ల కాలంలో ఇది 4,000% కంటే ఎక్కువ రాబడులను అందించింది. 2021 జూన్ 25న మాగ్నస్ స్టీల్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ షేరు ధర రూ. 2.02గా ఉండగా, నేడు దాని ధర రూ. 1,700ను దాటింది. జూన్ 25 గురువారం నాడు, దాని స్టాక్ 4.96% పెరిగి రూ. 83.60 వద్ద ముగిసింది. గత ఐదేళ్లుగా ఇది ఆకట్టుకునే రాబడులను అందించింది.

ఈ స్టాక్ కూడా డబుల్ సెంచరీని సాధించింది:

గమనించదగ్గ విషయం ఏమిటంటే గత నెలలో ఈ స్టాక్ రూ. 200 మార్కును అధిగమించింది. మే 15న ఇది రూ. 212.25కు చేరింది. అయితే ఆ తర్వాత ఇది పడిపోయి ప్రస్తుతం రూ. 100 కంటే తక్కువ ధరకు ట్రేడ్ అవుతోంది. మాగ్నస్ స్టీల్ అండ్ ఇన్ఫ్రా, రూ. 60 కోట్ల విలువైన లావాదేవీని విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ లావాదేవీ ద్వారా కంపెనీకి బ్రోకరేజ్ రూపంలో రూ. 1.12 కోట్లు లభించాయి. ఈ ఆదాయాన్ని 2027 ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ ఆదాయాలలో చేర్చనున్నారు.

మాగ్నస్ స్టీల్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఏమి చేస్తుంది?

మాగ్నస్ స్టీల్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ ప్రధానంగా మౌలిక సదుపాయాల కోసం ఇనుము, ఉక్కు, ముడి పదార్థాలను విక్రయిస్తుంది. దాని వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం.. ఈ కంపెనీ 1978లో స్థాపించారు. గతంలో దీనిని సావంత్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ అని పిలిచేవారు. నాలుగు దశాబ్దాలకు పైగా విస్తరించిన గొప్ప చరిత్రతో తాము మార్కెట్ మారుతున్న అవసరాలను తీర్చడానికి అభివృద్ధి చెందామని, తమ కొత్త గుర్తింపు వృద్ధి, ఆవిష్కరణ, శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని కంపెనీ తెలిపింది.

ఓపెన్ ఏఐ భారత్ ఎండీగా ప్రభ్‌జీత్ సింగ్

ఏఐ మార్కెట్ విస్తృతమవుతోన్న వేళ.. శామ్ ఆల్ట్‌మన్ నేతృత్వంలోని ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను మరింత ముమ్మరం చేస్తోంది. భారత్‌లో ఆ సంస్థ పగ్గాలను ప్రభ్‌జీత్ సింగ్ కు అప్పగించాలని నిర్ణయించింది. సెప్టెంబర్‌లో భారత్ ఓపెన్ ఏఐ మెనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన బాధ్యతలు చేపడతారని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది.

ఓపెన్ ఏఐకు భారత్ ఓ కీలక మార్కెట్ అని ఇప్పటికే శామ్ ఆల్ట్‌మన్ విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ తమ ఉనికిని మరింత విస్తరించాలనే లక్ష్యంతో ప్రభ్‌జీత్ సింగ్‌ను ఎండీగా నియమించినట్లు తెలుస్తోంది. కంపెనీ కన్స్యూమర్ గ్రోత్, ఎంటర్‌ప్రైజ్ అడాప్షన్, వ్యూహాత్మక భాగస్వామ్యాల రెగ్యులేటరీ వ్యవహారాలను ఆయన పర్యవేక్షించనున్నారు.



సింగ్ నేతృత్వంలో భారత్ వినియోగదారులకు, వ్యాపారులు, ప్రభుత్వ కార్యకలాపాలకు ఓపెన్ ఏఐ ద్వారా మరిన్ని ప్రయోజనాలు అందుతాయని కంపెనీ విశ్వసిస్తోంది. కాగా, ఓపెన్ ఏఐ తన కంపెనీ తొలి ఆఫీస్‌ను దిల్లీలో 2025లోనే ఏర్పాటుచేసింది. ప్రభ్‌జీత్ సింగ్ ఉబర్‌లో 11 ఏళ్లపాటు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహించారు. ఆయన రాజీనామాను ఉబర్ కూడా ప్రకటించింది. భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓపెన్ ఏఐ పేర్కొంది.

స్టాక్ మార్కెట్
Stock Market

అజరామరాలు... కాళ్ళకూరి నాటకాలు

తెలుగు నాటక రంగ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాటకాలు... వరవిక్రయము, చింతామణి. ఆ రెండూ తెలుగు వైభవం చాటే నాటకాలు. రెండూ కూడా చలన చిత్రాలుగా రూపొంది ప్రజాదరణ పొందడం విశేషం. వరవిక్రయము అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎండగడితే " చింతామణి" సజావుగా నడిచే జీవితం ఎలా నాశనం అయిపోవచ్చో అద్దం పడుతుంది. ఆ నాటకాలను రచించి తెలుగు వారి హృదయాలలో చిరకాలం నిలచి పోయారు కాళ్ళకూరి నారాయణరావు.

నారాయణ రావు కేవలం నాటక రచయిత మాత్రమే కాదు. బహుకళా ప్రపూర్ణులు. సంఘ సంస్కర్త, మొట్టమొదటి ప్రచురణ కర్త, హరికథకులు, కవి, నటులు, నాటకకర్త, పత్రికాధిపతి, మనోరంజని అనే పత్రికను నడిపారు. నాటి సమా జంలో ఉన్న దురాచారాలను ఎత్తి చూ పించి, నాటకాలుగా మలచి, ప్రద ర్శించడమే కాక, సంఘ సంస్కరణను ఆచరణలోనూ చూపించిన మహనీ యుడు కాళ్ళ కూరి నారాయణరావు. చక్కన్ని ఒరవడి, సంస్కారం, అధర్మాన్ని నిర్భయంగా ఎదుర్కునే శక్తి, ధైర్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలపట్ల విశ్వాసం, బాధ్యతలు విస్మరించిన వారిని వెన్ను తట్టి లేపడం, సాంఘిక దురాచారాలపై ధ్వజం ఎత్తడం, ఇవన్ని కలిగలిపి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం కాళ్ళకూరి నారాయణ రావుది. ఆ కాలంలో కులాంతర వివాహం చేసుకోవడమంటే పెద్ద సాహసం. కళావం తురాలిని పెళ్లి చేసుకు న్నారు. తనను కులం నుండి వెలివేసినా, లెక్కచేయని సాహసి, కవితారూప తపస్వి, బహు ప్రతిభా తేజస్వి. సంఘంలోని దురాచారాలను నాటకరాజా లుగా సృష్టించారు. చింతామణి, వరవిక్రయం, మధుసేవ మొదలైన ఆయన విరచిత నాటకాలు అజరామరమైనవి.



కాళ్ళకూరి నారాయణరావు (ఏప్రిల్ 28, 1871 – జూన్ 27, 1927) నాటకకర్త, సంఘసంస్కర్త, ప్రథమాంధ్ర ప్రచురణ కర్త, జాతీయవాది, ఛాయా గ్రహణ వాద్యాదురంధరుడు, 'మహాకవి' బిరుదాంకితులు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరము మండలం, మత్స్యపురి గ్రామంలో 1871, ఏప్రిల్ 28 న బంగారురాజు, తల్లి అన్నపూర్ణమ్మలకు జన్మిం చారు. అయన రచించిన నాటకాలలో చింతామణి (1921), వర విక్రయం (1923), మధుసేవ (19 26) బాగా ప్రసిద్ధిచెందినవి. వాటిని చాలా మంది నాటకాలుగా ప్రదర్శించారు. తెలుగు సినిమాలుగా కూడా నిర్మించబడి మంచి విజయం సాధించాయి. తెలుగు నాటక రంగంలో పది అత్యుత్తమ నాటకా లలో చింతామణి ఒకటి. ఆ నాటకం చాలా ప్రసిద్ధి చెందింది. 1956లో పి.ఎస్. రామకృష్ణరావు దర్శక త్వంలో ఎన్టీఆర్, భానుమతి ప్రధాన పాత్రలుగా భరణి స్టూడియోస్ బ్యానర్ పై సినిమాగా నిర్మిం చారు. "చింతామణి " నాటకం తెలుగు నాటక రంగాన్ని ఓ ఊపు ఊపింది. ఒక వ్యసనం వ్యక్తిని ఎంత హీన స్థితికి దిగజారుస్తుందో, పర్యవసానాలు ఎంత దారుణముగా ఉంటాయో ప్రతిబింబించారు. ఆ నాటకానికి కనీ వినీ ఎరుగని ఆదరణ లభించింది. ఆదాయానికి లోటులేకుండా ఇంకా మరిన్ని నాటకాలు సమర్పించడానికి వీలుగా బోళ్ళు డబ్బు తెచ్చి పెట్టింది. చింతామణి నాటకం వేశ్యావృత్తికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న కాలంలో రాయబడింది. వేశ్యావృత్తిని నిరసిస్తూ కాళ్లకూరి రచన ఈ నాటకం. అనాడు చింతామణిని ప్రదర్శించని నాటక సమాజమంటూ లేదు. ఈ నాటకంలోని పద్యాలు ప్రజల నోటిలో తాండవం చాయి. సంస్కార భారతి వారు ఈ నాటకాన్ని ఇటీవల కాలం వరకు ప్రదర్శించారు. ఆ నాటకం బహుళ ప్రాచుర్యం పొందింది. నేటికీ విజయవం తంగా ప్రదర్శిత మవుతోంది.

గురజాడ కాలంలో "కన్యాశుల్కం", తరువాత "వరవిక్రయం" అంతటి ఘనత లభించింది. రెండూ తెలుగు నాటక రంగ ఇతిహాసంలో ఆణిముత్యాలే. కన్యాశుల్కం అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎదుర్కుంటే, వర విక్రయం ఆ కాలం సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ఆ సాంఘిక దుస్థితిని ఎండకడుతూ వచ్చింది.గురజాడ " కన్యాశు ల్కం" సాంఘిక దురాచారాలని ఖండిస్తూ, మార్పుకు అంకురార్పణ చేస్తే, కాళ్ళకూరి నారాయణరావు గారి సాంఘిక నాటకం – వరవి క్రయం (1921), అప్పటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ అనర్ధ హేతు చర్యలు వ్యతిరేకిస్తూ, సాంఘిక ధర్మానికి పాటుపడింది.

పద్మ వ్యూహం (1919), సంసార నటన (1974 కళలో ధారవాహికగా ప్రచురితం) మొదలైన నాటకాలు కారణంలేని కంగారు (1920), దసరా తమాషాలు (1920), లుబ్ధగ్రేసర చక్రవర్తి (1906), రూపాయి గమ్మత్తు (1920), ఘోరకలి (1921), మునిసిపల్ ముచ్చట్లు (1921), విదూషక కపటము (1921) వంటి ప్రహసనాలు ఆయన రచించారు. కాళ్ళకూరి 1919 లో రాసిన " పద్మవ్యూహం" నాటకంలో పద్యాలతో ఉన్న సంభాషణలను పొందు పరిచారు. ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపా లకృష్ణ...కాళ్లూరి శిష్యులు కాగా, కొత్తె వెంకటాచారి నారాయణరావు... నాటకాల మీద పి. హెచ్.డి చేశారు.కాళ్లూరి 1927, జూన్ 27న మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

బాల్య ప్రారంభ దశపై అవగాహన



బుగ్గారం, (సింగిడి): బుగ్గారం మండలం లోని శేకల్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ పర్సా రమేష్ ఆధ్వర్యంలో బాల్య ప్రారంభ దశ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక, సామా జిక అభివృద్ధికి బాల్య ప్రారంభ దశ కీలకమన్నారు. పౌష్టికా హారం, పరిశుభ్రత, టీకాలు, ఆటల ద్వారా అభ్యాసం, తల్లిదం డ్రుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

పార్మర్ రిజిస్ట్రీ రైతులకే
ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి
జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర



కమలాపూర్, (సింగిడి): పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని అలా రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర తెలిపారు. శనివారం మండలంలోని మాదన్నపేట గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ఇప్పటివరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చినటువంటి రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటు వంటి రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఎరువుల కొనుగోలు, ధాన్యం విక్రయించడం లోనూ తప్పనిసరిగా రైతు రిజిస్టర్ ఫార్మర్ హిస్టరీ అవసరం ఉంటుందని తెలిపారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కోసం సంబం ధిత ఏఈఓ లను దగ్గరలో ఉన్న మీసేవ సెంటర్లను కామన్ సర్వీస్ సెంటర్ల లో సమోదు చేసుకోవాలని తెలిపారు. కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి బి వేణు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రతాప్,పలువురు రైతులు పాల్గొన్నారు.

అంగనివాడి కేంద్రంలో
పోషణ మాసం వారోత్సవం



కమలాపూర్(సింగిడి): పోషణ మాసం వరోత్సవాలలో బాగంగా శనివారం మండల కేంద్రంలో గల నాలుగవ అంగనివాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం చేశారు. అదేవిధంగా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.గర్భిణీలు, బాలింతలు పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు పుట్టినప్పటి నుండి ఆరునెలల వరకు తప్పకుండా తల్లి పాలు పట్టాల న్నారు. ఏడవ నెల నుండి పిల్లలకు అనుబంధ ఆహారం పెట్టాలని తెలిపారు.గర్భిణీలు బలవంత మైన ఆహారం తీసుకోవడం వల్ల జన్మించే పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సనిగరపు పద్మ, తిరుమల,పూర్ణిమ,అంకూస్ బి, ఆయా అమృత,పాఠశాల ప్రదానోపాధ్యాయులు మల్లిక,ఉపాధ్యా యులు అరుంధతి, సువర్ణ,వార్డు సభ్యులు పి అయిలయ్య, మల్లారెడ్డి,పలువురు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ముగిసిన పవిత్రోత్సవాలు



మల్యాల, (సింగిడి): కొండగట్టులో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు ఉదయం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలతో విశేషంగా అలంకరించారు. యాగశాల లో అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ మూల మంత్ర హోమం నిర్వహించి మహా పూర్ణహుతి శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగశాల నుండి దేవాలయం వం-కు ఉత్సవమూర్తులతోపాటు పవిత్రాలను భక్తిశ్రద్ధలతో శోభ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజన రెడ్డి, అర్చకులు చిరంజీవి, కపిందర్, మారుతి, తదితరులు ఉన్నారు.

కలప రవాణాపై కరువైన
అధికారుల పర్యవేక్షణ!
పట్టపగలే అనుమతులు లేకుండా కలప తరలింపు..
పరదాలు కప్పి ట్రాక్టర్లలో రవాణా
అటవీ శాఖ అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



హుస్నాబాద్, (సింగిడి): హుస్నాబాద్, అక్కన్న పేట, కోహెడ మండలాల పరిధిలో కలప రవాణా పై అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా మండలాల్లో పట్టపగలే ఎలాంటి అనుమతులు లేకుండా కలపను ట్రాక్టర్లలో తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు గుర్తించకుండా ఉండేందుకు కలపపై పరదాలు కప్పి రవాణా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాం తాల నుంచి కలపను సేక రించి ప్రధాన రహదారుల మీదుగా తరలిస్తున్నప్పటికీ సంబం ధిత అధికారులు తనిఖీలు చేపట డం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలప రవాణా చేసే వాహ నాలను తనిఖీ చేసి అనుమ తులు ఉన్నాయా లేదా పరిశీలించా లని, నిబంధనలకు విరుద్ధంగా కలప తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లో కలప రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అటవీ శాఖ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉన్నత లక్ష్యాలు.. ప్రథమ లక్ష్యం
తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి : ఫ్రెషర్స్‌డేలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, (సింగిడి):తల్లిదండ్రుల ఆశయా లను నెరవేరుస్తూ ఉన్నత లక్ష్యాలే లక్ష్యంగా విద్యార్థులు తమ జీవితాలను మలుచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్ మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ప్రశాంత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య మీ భవిష్యత్తుకు మార్గదర్శకమని ఇక్కడ వేసే అడుగు జీవితానికి ముందడుగు లాంటిదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా పాఠ్యాంశాలపై దృష్టి సారించి ప్రతిభావంతు లుగా తయారు కావాలని సూచించారు.

ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థులు వివిధ రకాల వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాకాకుండా ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో నడుస్తూ క్రమబద్ధమైన ప్రణాళికతో చదువుకొని భారత పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్కులు రావడం వల్ల ఇంటర్మీడియట్ విద్యకు అత్యంత ప్రాధాన్యత నెలకొందని ఈ ఇంటర్ విద్యనే ఆధారంగా చేసుకుని సీట్లు కేటాయించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యనారాంజనేయ, ప్రిన్సిపల్ ఎం కుమార్, శశిధర్ శర్మ,సుగుణ, జ్యోత్స్న దేవకి,తిరుపతి, విశ్వనాథ్ రెడ్డి,మహేశ్, ప్రభాకర్,రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

ఐలమ్మ స్ఫూర్తిగా ప్రతి మహిళా అన్యాయాలను ఎదిరించాలి





కమలాపూర్, (సింగిడి): చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రతి మహిళ ఎదిరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం రూన్సీ రవిందర్ అన్నారు.మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటుగా మర్రిపల్లి గూడెం లో శనివారం ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలి నుండి గూడూరు మూల మలుపు విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేశారు. ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రూన్సీ రాణి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం భూస్వాములపై పెత్తందార్లపై పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై, అవినీతిలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.మర్రిపల్లి గూడెంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేశారు. రజక సంఘము ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మధు, సర్పంచ్ గూడూర్ బండి కళాధర్, శనిగరం సర్పంచ్ ఎన్ రాజు, కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, మాట్ల రమేష్, పోడేటి బిక్షపతి, పుల్ల శోభన్, కొలిపాక శంకర్, వైనాల సాంబయ్య,ధర్ముల సదానందం. బాలాపూర్ కనకరత్నం పుల్ల ఐలయ్య, జన్ను బిక్షపతి, రజక సంఘం నాయకులు కొలిపాక సురేష్ ,రాకేష్ ,జూకంటి సాంబయ్య,మెరుపురి విజయ్, తిరుపతి, మర్రిపల్లి గూడెం సర్పంచ్ కదురు కవిత తిరుపతి,మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు రాజేశ్,మాజీ సర్పంచులుఏలిమి కుమార స్వామి, పోరండ్ల రమేష్,ఇనుగాల విజయ్ కుమార్, ఉప సర్పంచ్ తాడెం రాజేందర్, రజక సంఘం అధ్యక్షుడు ముక్కెర చేరాలు,చేనేత సహకార సంఘము అధ్యక్షులు పోరండ్ల రమేశ్ మాజీ ఉప సర్పంచ్ ఇనుగాల రత్నాకర్ , వార్డు సభ్యులు ఇనుగాల ఐలు కొమురయ్య,ఇనుగాల లత కృష్ణ, చేనుమల్ల సాంబరాజు, బత్తినీ కవిత రవి , వంగ రమేశ్, ఇంగే శాంత వీరేశం, కుసుంభ కిషన్ రావు, రావుల వాణీ వెంకటేశ్, కోడారీ రేణుక రవికుమార్ఎం డి రజియా బేగం జెలీల్, మార్కెట్ కమిటీ సభ్యులు గట్టు శ్రీధర్,దేవస్థానం కమిటీ సభ్యులు రీక్కుల నారాయణ రెడ్డి ,డైరెక్టర్ తిరుపతి,రావుల సమ్మయ్య,పోలోజు రాజేశం, జక్కుల రమేశ్, రావుల వెంకటమల్లు, బండారి తిరుపతి, ఇనుగాల సుమంత్, ఉప్పుల రాజు,, ఉప్పుల సారంగపాణి, ఉప్పుల రవి,పాల్గొన్నారు.

పారిశుధ్య పరిరక్షణ మనందరి బాధ్యత
ఒక్క రోజు శ్రమదానం చేద్దాం పారిశుధ్యం పరిరక్షించుకుందాం
గ్రామ పారిశుధ్య పరిరక్షణకు చేయూత నివ్వండి
20 వ వారం శ్రమదానం చేసిన సర్పంచ్, పాలక వర్గం



కమలాపూర్,(సింగిడి): కమలా పూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ గ్రామంలో 4వ వార్డులో శనివారం 20 వవారం శ్రమదానం పాలక వర్గంతో కలిసి నిర్వహించారు. డ్రైనేజీ, రోడ్లు శు భ్రం చేశారు. ముళ్ళ పొదలు,పిచ్చి మొక్కలు, చెత్త చెదారం తొలగించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ మనం పుట్టిన ఊరు మనల్ని పెంచిన నేల బాగు మన బాధ్యత అని అన్నారు. కన్నతల్లి లాంటి మన ఊరి బాగు కోసం, మనందరి ఆరోగ్యం కోసం మీ విలువైన సమయంలో కేవలం ఒక్క రోజును కేటాయించాలని ప్రజలను కోరారు. గ్రామ పారిశుధ్య పరిరక్షణ స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా కమలాపూర్‌ను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఊరి కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పారిశుద్ధ్య పరి రక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పెద్ద గ్రామం తక్కువ పారిశుధ్యసిబ్బంది ఉండటంతో పారిశుద్ధ్యపరిరక్షణ సవాలుగా మారిందన్నారు. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణలో గ్రామస్తు లను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఊరి కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమా న్నిప్రారంభించామని తెలిపారు. ప్రతి శనివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధిని కాంక్షించే ప్రతి యువతీ, యువకులు, గ్రామస్తులు వారంలో ఒక రోజు మన ఊరి కోసం శ్రమించి గ్రామాభివృద్ధి కి పాటుపడుదామని స్వచ్ఛ కమలాపూర్ నిర్మిద్దా మని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కఅశోక్, ఆవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండపెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి, పుల్ల ఐలయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, పలువురు యువకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



జమ్మికుంట,(సింగిడి): వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ , కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి ని నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు, ఆమె ధైర్యసాహసాలు మరియు సామా జిక న్యాయం కోసం చేసిన త్యాగాలు అందరికీ ఆదర్శప్రాయమని, ఆమె స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, ఏఈ వికాస్, టీపీఎస్వి రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, రజకసంఘం నాయకులు వి.సదానందం, ఓజ్జా శ్రీనివాస్, పూసాల శ్రీనివాస్,రాము,మల్లికార్జున్,రామచందర్,కిషన్‌తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

హన్మకొండ,(సింగిడి):వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కొత్త ఓటర్లజాబితా తయారీకి షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చాహత్ బాజ్‌పాయి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. 2026 నవంబర్ 1నుఅర్హత తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 1-11-2023 కంటే ముందుడిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫామ్-18 దరఖాస్తును ఏ ఈఆర్ ఓ లకు లేదా నియమిత అధికారికి సబ్మిట్ చేయాలన్నారు . సెప్టెంబర్ 28 న నోటిస్ ను ఈ ఆర్ ఓ అదనపు కలెక్టర్ నల్గొండ శ్రీనివాస్‌జారీ చేయనున్నారు. అక్టోబర్ 15, 25న పత్రికల్లో నోటీసుల పునఃప్రచురణ ఉంటుంది. నవంబర్ 6 వరకుఫారం-18 దరఖాస్తులు స్వీకరిస్తారు.నవంబర్ 20 వరకు ముసాయిదా జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ పూర్తిచేసి, నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించన ున్నారు. అదే రోజునుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. డిసెంబర్ 25లోగా వాటిని పరిష్కరించి సప్లిమెంట్లను సిద్ధం చేస్తారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.

ఎల్లమ్మ చెరువును సందర్శించిన విద్యార్థులు
హుస్నాబాద్‌లో విజ్ఞాన విహార యాత్ర



హుస్నాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం): హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ అపోలో వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా పట్టణంలోని ఎల్లమ్మ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి గాజు వంతెన నిర్మాణ పనులను విద్యార్థులు పరిశీలించారు. చెరువు అందాలను, జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు, గాజు వంతెన నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ పర్యాటకంగా మరింత అభివృద్ధి చెంది తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి విజ్ఞాన విహార యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది సంధ్య, సమత, స్వప్న, అనూష, నవ్య, బోధనేతర సిబ్బంది శరత్, అరుణతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లి గుర్తింపుగా మొక్క నాటారు..



బెజ్జంకి, (సింగిడి): మండలంలోని డాక్టర్ జానకి రాములు లైన్స్ క్లబ్ ఆఫ్ చైర్మన్ గారి మాతృమూర్తి శ్రీమతి వెగ్గలంరత్నమ్మ గారి జ్ఞాపకార్థం వేప మొక్కను శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ ఆవరణలో నాటారు. అయన మాట్లాడుతు తల్లి ప్రేమ లాగే ప్రకృతి కూడా మనల్ని నిస్వార్థంగా పాలిస్తుంది. ఒకరకంగా చెప్పాలంటే మొక్కలు నాటడం అంటే అమ్మ అనురాగాన్ని మళ్లీ భూమిపై మొలకెత్తించ డమే అని తెలిపారు .కార్యక్రమంలో చెన్నాడీ సుధాకర్ రెడ్డి,రామంచ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ కొలువులకు యువతకు అవకాశం
అర్హులైన అభ్యర్థులకు దరఖాస్తుల ఆహ్వానం



కాటారం,(సింగిడి): విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే యువతకు తెలంగాణ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో అమెరికా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, ఫిజీతో పాటు గల్ఫ్ దేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఇంజినీరింగ్, ఆతిథ్య సేవలు, నిర్మాణ రంగాల్లో ఉద్యోగ అవకా శాలు ఉన్నాయని ఎంపీడీవో అడ్డూరి బాబు తెలిపా రు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు టామ్‌కామ్. తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ (TOMCOM.TELANGANA.GOV.IN) వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 950246 8800, 944005 1452 నెంబర్లలని సంప్రదించాలని కోరారు

ఎల్లమ్మ చెరువును సందర్శించిన విద్యార్థులు
హుస్నాబాద్‌లో విజ్ఞాన విహార యాత్ర

హుస్నాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం): హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ అపోలో వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా పట్టణంలోని ఎల్లమ్మ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి గాజు వంతెన నిర్మాణ పనులను విద్యార్థులు పరిశీలించారు. చెరువు అందాలను, జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు, గాజు వంతెన నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ పర్యాటకంగా మరింత అభివృద్ధి చెంది తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి విజ్ఞాన విహార యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది సంధ్య, సమత, స్వప్న, అనూష, నవ్య, బోధనేతర సిబ్బంది శరత్, అరుణతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా
ఉపాధ్యక్షునిగా
ఎడ్ల బాలకృష్ణ



నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి): నిజామాబాద్ బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపా ధ్యక్షు నిగా ఎడ్ల బాలకృష్ణ నియమి తుల య్యారు. నగరంలోని శివాజి నగర్‌కు చెందిన ఎడ్ల బాలకృష్ణ మొన్నటి వరకు నిజామాబాద్ అర్బన్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పని చేశారు. గతంలో నిజామాబాద్ బీజేపీ పట్టణ కార్య దర్శిగా రెండుసార్లు పని చేశారు. నిజామాబాద్ నగరం లోని ఖిల్లా మండలం కార్యదర్శిగానూ పని చేశారు. తనను ఉపాధ్యక్షునిగా నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోతుల పురుషోత్తంకు ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గం నియామకం

నిజామాబాద్ జిల్లా దళిత మోర్చా కార్యవర్గాన్ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్‌కులాచారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధికి చెందిన ఎస్సీ మోర్చా నాయకులకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పోగుల సాయికృష్ణ, మురళికృష్ణ, బొల్లం అరుణ్, దాయ ప్రవీణ్, ఎడ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గుంజాల నాగభూషణ్, పులి యుగంధర్, కార్యదర్శులుగా బుద్ద సృజన్, గొల్లపల్లి శ్రీనివాస్, అఖిలేష్ కుమార్, రాహుల్, గజ్జల శంకర్ ను నియమించారు. కోశాధికారిగా పవార్ సాయినాథ్, కార్యవర్గ సభ్యులుగా సిరికెల సతీష్, బి.సంతోష్, పల్లె మధుకర్, మల్లెపూల రాజు, సందిటి సాయిలు, అంగరి రాజలింగం, గైని శ్రీనివాస్, బాబురావు, అవినాష్, మిర్యాల శంకర్, బేగరి వినోద్, మహేందర్ లను నియమించారు. సంబంధిత నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు.

గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై
సర్పంచులకు అవగాహన
విజిజి రాంజీ పథకం పనులపై అవగాహన.. వచ్చే మూడేళ్ల అభివృద్ధికి ప్రణాళికలు
ఆరు మండలాల సర్పంచులు, ఎంపీడీవోలు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు హాజరు



హుస్నాబాద్(సింగిడి): గ్రామాల అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేం దుకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహ న కార్యక్రమాన్ని హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించారు. గ్రామాల్లో వచ్చే మూడు సంవత్సరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పను లను ముందుగానే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు రూపొందించుకోవడం, గ్రామాల అవస రాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వంటి అంశాలపై అధికారులు సర్పంచులు, కార్యదర్శులకు వివరించారు. ముఖ్యంగా వికసిత్ పథకం కింద గ్రామాల్లో చేపట్టే పనులు, పనుల ఎంపిక, అమలు విధానం, గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రణాళికలో పొందుపరచడం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. తాగునీరు, పారిశుధ్యం, గ్రామీణ రహదారులు, డ్రైనేజీ, పచ్చ దనం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు తది తర గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణా ళికలు రూపొందించాలని సూచించారు. గ్రామపం చాయతీల్లో ప్రజల అవసరాలను గుర్తించి, అందుబా టులో ఉన్న వనరులు మరియు ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిం చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు తెలిపారు. వచ్చే మూడేళ్లలో గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను ముందుగానే గుర్తించడం ద్వారా నిధుల వినియోగం, పనుల అమలులో స్పష్టత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన వార్డు సభ్యులకు శిక్షణ ముగింపు



బెజ్జంకి, (సింగిడి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో తెలంగాణ ర

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం అండ

రూ.13కే గొర్రె, మేకకు బీమా, పెంపకందారుల రుణమాఫీకి చర్యలు

పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





కరీంనగర్, (సింగిడి): గొల్లకురుమల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టు బడి ఉందని పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ పద్మనగర్‌లోని ఇందిరా గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొర్రెల, మేకల బీమా పథకాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, ఏడాదికి కేవలం రూ. 13 చెల్లిస్తే ఒక గొర్రె లేదా మేకకు బీమా కల్పిస్తామని, మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వలస వెళ్లి జీవాలను మేపే పెంపకందారులకు ఎదురయ్యే ప్రమా దాలను దృష్టిలో ఉంచుకుని వారికి కూడా తగిన బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెంపకందారుల రుణమాఫీకి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. తెలంగాణలో గొర్రెలు, మేకల ఉత్పత్తిని పెంచి పెంపకందారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. తమ పిల్లలను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని, భావితరాల అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,..బడుగు, బలహీన వర్గాలు, కులవృత్తి దారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నా రు. కులవృత్తిదారు లకు 55 ఏళ్లకే పింఛన్ అందించే అంశాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల బీమా కల్పించే ఇందిరమ్మ బీమా పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. గొర్రెల పెంపకానికి ప్రభుత్వ ళీ స్థలాలను సహకార సంఘాలకు కేటాయించాలని, జాతీయ సహకార అభి వృద్ధి సంస్థ రుణాల మాఫీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కరీంనగర్‌లో టోకు మాంసం విక్రయాల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. తెలం గాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభి వృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ కె. సరిత తిరుపత య్య మాట్లాడుతూ.. పెంపకందారుల వృత్తిపరమైన, సామాజిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లా డుతూ.. గొల్ల కురుమలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని, బీమా పథకాన్ని ప్రతి పెంపకందారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో యాదవ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, పశు గణ అభివృద్ధి చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్, పశుసం వర్ధక శాఖ ఎండీ సుబ్బారాయుడు, జేడీ లింగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మశ్రీరామ్ చక్రవర్తి, మాజీసూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్య క్షులు వైద్యుల అంజన్ కుమార్, పిట్టల రవీందర్,జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు బాషవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

జిల్లా పర్యాటక అధికారి వై. తిరుపతి



కరీంనగర్, (సింగిడి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో యువ పర్యాటక క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'పర్యాటక రంగ పునరావిష్కరణకు డిజిటల్ ప్రణాళిక, కృత్రిమ మేధ వినియోగం' అనే అంశంపై ఆంగ్లం, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పర్యాటక అధికారి వై. తిరుపతి ముఖ్య అతిథిగా, జిల్లా యువజన, క్రీడలు, పర్యాటక అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఉప ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ మాట్లాడుతూ, దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో పర్యాటక రంగం కీలకమని, స్థానిక చరిత్ర, సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. వై. తిరుపతి మాట్లాడుతూ కరీంనగర్, తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా పరిచయం చేసేందుకు డిజిటల్ వేదికలను వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పర్యాటక ప్రదేశాలపై అవగాహన పెంచేందుకు సృజనాత్మక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కళాశాల యువ పర్యాటక క్లబ్ సమన్వయకర్త డా. నాజియా రహమాన్ మాట్లాడుతూ, క్లబ్‌లో 100 మందికి పైగా సభ్యులు ఉన్నారని, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక అంతర్జాల దృశ్య వేదిక ద్వారా స్థానిక పర్యాటక విశేషాలను ప్రచారం చేస్తున్నామని చెప్పారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థినులను జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో జబీన్ సుల్తానా, అర్షియా సుల్తానా, జి. రాధా, జె. పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి,..

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ధైర్యం, ఆత్మగౌరవం, శ్రమ గౌరవానికి ప్రతీకగా స్మరించుకున్నారు. జాతీయ సేవా పథకం అధికారులు పి. స్వరూప, డా. ఎం.వి. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ జీవితం నుంచి విద్యార్థులు పట్టుదల, ఆత్మగౌరవం, సామాజిక బాధ్యత వంటి విలువలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని చాకలి ఐలమ్మ

మహిళల్లో ఆత్మగౌరవం, ధైర్యాన్ని నింపిన ఐలమ్మ: మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని.



జమ్మికుంట,(సింగిడి): తెలం గాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళు లర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమాన తలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకం గా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియా డారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగా రిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నా రు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొ గ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహ సాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ నిలబడటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రజల్లో చైతన్యం పెరగడానికి దోహ దపడిందన్నారు. తనకు ఎదురైన అన్యాయాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాన్య ప్రజల హక్కుల సమస్యగా భావించి పోరాడిన ఆమె జీవి తం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నా రు. ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పం చ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్, రామారావు లక్ష్మణ్‌తో పాటు రజక సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలతో దేశానికి కొత్త దిశ చూపిన మహనీయుడు

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను స్మరించుకున్న డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, (సింగిడి): మాజీ ప్రధాని, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వ్యవ స్థకు నూతన దిశానిర్దేశం చేసిన మహనీయుడని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్‌లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, 1991లో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి మార్గం సుగమం చేశాయని అన్నారు. పదేళ్లపాటు ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. సమాచార హక్కుచట్టం, ఉపాధి హామీ పథకం, విద్యా హక్కుచట్టం వంటి కీలక చట్టాలు, పథకాలు ఆయన హయాంలో అమలులోకి వచ్చాయని తెలిపారు. నిరాడంబరత, నిజాయితీ, నిబద్ధతకు మన్మోహన్ సింగ్ ప్రతీకగా నిలిచారని కొనియా డారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సర్దార్ అమన్‌జిత్ సింగ్, కాడే శంకర్, కుంభాల రాజ్‌కుమార్, అ-యోధ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

వెట్టి చాకిరి పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి పోరాటం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట,(సింగిడి): తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయని పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ లో గల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు పెత్తందారి దోపిడీ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. భూమి కోసం ఆత్మగౌరవం కోసం అనగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నీటి తరానికి కూడా ఆదర్శమని అన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలవంచకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు రజక సంఘం నాయకులు వరంగంటి సదానందం బూరుగుపల్లి రాము గంగారపు శ్రీకాంత్ రజక సంఘం నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విభిన్న కాన్సెప్ట్‌తో గణపతి ప్రతిష్ఠ

జగిత్యాల జిల్లాలో ప్రథమ బహుమతి



జగిత్యాల ప్రతినిధి, (సింగిడి): జగిత్యాలలోని అరవింద్ నగర్ శ్రీ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం శ్రీ కాళహస్తి పాతాళ గణపతిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విభిన్నమైన కాన్సెప్ట్‌తో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తులను ఆకట్టుకునే విధంగా మండపాన్ని అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను గుర్తించిన నిర్వాహ కులు జగిత్యాల జిల్లాలో ప్రథమ బహుమతిని అందజేశారు. నవరాత్రుల సందర్భంగా గణపతికి మహా పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహిం చారు. దాండియా, గణపతి చిట్టి, రాహు-కేతు పూజ, గోమాత పూజ, లడ్డూ వేలం తదితర కార్యక్రమాలను కూడా భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. నవరాత్రులు ముగిసిన సందర్భంగా శ్రీ కాళహస్తి పాతాళ గణపతికి మండపం వద్దే ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహించి, పంచామృతాలతో అభిషేకం అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండపం వద్దే నిమజ్జనం నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీ గణేష్ భక్త మండలి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తి, సంప్రదాయంతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడమే తమ లక్ష్యమని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ప్రథమ బహుమతి అందుకోవడం మండలి సభ్యులకు, భక్తులకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సహకరించిన భక్తులు, మహిళలు, యువత, దాతలు మరియు అరవింద్ నగర్ ప్రజలకు మండలి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అల్ఫోర్స్ నూతన విద్యార్థినుల స్వాగత వేడుక

విద్యార్థుల భవిష్యత్తుకు డిగ్రీ విద్య కీలకం: శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. పెద్దపల్లి సతీష్ కుమార్



కరీంనగర్, (సింగిడి): అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ 'ఆగాజ్--2026' వేడుకను రేకుర్తి రాజశ్రీ కన్వెన్షన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. కళా శాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. పెద్దపల్లి సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిరిపురం ఈశ్వర్, కవిత అలేటి తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నూతన విద్యార్థి నులకు ఘనంగా స్వాగతం పలికారు. డా. పెద్దపల్లి సతీష్ కుమార్ మాట్లా డుతూ, డిగ్రీ విద్యలోని మూడేళ్లు విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమ న్నారు. ఈ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సమయపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును వారి చదువు, ప్రవర్తన, సమయ వినియోగమే నిర్ణయిస్తాయని అన్నారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,.. విద్యార్థి కేంద్రిత బోధనతో పాటు నైపుణ్యాభివృద్ధికి కళాశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నా మని తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాలలోని ఆలోచనా వికాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని నూతన ఆలోచనలు, వ్యాపార ప్రణాళికలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సిరిపురం ఈశ్వర్ మాట్లాడుతూ, సంభాషణ నైపుణ్యం అంటే కేవలం ఆంగ్లంలో మాట్లాడటం మాత్రమే కాదని, ఆలోచన లను స్పష్టంగా వ్యక్తపరచడం, ఇతరులతో సమర్థవంతంగా మెలగడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం కూడా అందులో భాగమేన న్నారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వ్యాపార దక్షతపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సంఘం ప్రారంభించడంతో పాటు కళలు, చేతిపనుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. 'నృత్యాంజలి--2026' విజేతలు, కళాశాల ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో అల్ఫోర్స్ విద్యార్థినికి ప్రథమ స్థానం

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి



కరీంనగర్, (సింగిడి): జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలలో కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని నిత్యమహి ప్రథమ స్థానం సాధించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన ఈ పోటీ లలో ప్రతిభ కనబరిచిన ఆమె, త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిత్యమహిని అభినందించారు. విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, తద్వారా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తూ, అవసరమైన వనరులను సమకూర్చి వివిధ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నిత్యమహి విజయానికి మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయురాలు దీప్తిని కూడా ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్, (సింగిడి): తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శని వారం ఘనంగా నిర్వహించారు. మేయర్ కొల గాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై చింత కుంట, ప్రతిమ మల్టీప్లెక్స్ చౌరస్తా వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహాలకు రజక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ, నిజాం పాల న, భూస్వా ముల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదురించిన ధీరవ నిత చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపి న ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమ న్నారు. కౌలు భూమి కోసం దొరల దౌర్జన్యాలను ఎదిరించిన ఐలమ్మ తెగువ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికీ స్ఫూర్తినిచ్చిందని పేర్కొ న్నారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజన, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయా లని మేయర్ పిలుపునిచ్చారు. అదే ఆమెకు అం దించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్ర మంలో నగర పాల కవర్గ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, రజక సంఘా ల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో నూకపల్లి మోడల్ కాలేజీ విద్యార్థినిల విజయం



మల్యాల ,(సింగిడి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఖో ఖో పోటీలలో నూక పల్లి మోడల్ కాలేజీ విద్యార్థినీలు ద్వితీయ స్థానం లో విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినిలకు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బన్సీలాల్ ట్రోపీని అందజేశారు. గెలుపొందిన విద్యార్థినిలను కాలేజీ ప్రిన్సిపాల్ ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అభినందించారు.

చాకలి ఐలమ్మ, అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



కరీంనగర్, (సింగిడి): భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ, సమానత్వం, సామాజిక న్యా యం కోసం జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆమె విగ్రహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొరల పాలన, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగిం చిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమా నత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 2013లో తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో కరీంనగర్ బస్‌స్టేషన్‌కు అంబేద్కర్ పేరు పెట్టినట్లు తెలిపారు. అదే ప్రాంగణంలో ఇప్పుడు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమ న్నారు. అంబేద్కర్ కేవలం రాజ్య

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
సింగిడి

28న పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలి: ఈవో సతీష్



కాటారం, (సింగిడి): కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సర్వసభ్య సమావేశం ఈ నెల 28న సోమవారం ఉదయం 10.30 గంటలకు సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఈవో సతీష్ తెలిపారు. సంఘం అధ్యక్షుడు తోటపల్లి ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరగనుంది.
సమావేశంలో 2025--26 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదిక, ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 27 వరకు సంఘంలో జరిగిన లావాదేవీలకు ఆమోదం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సంఘం. సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈవో సతీష్ కోరారు.

అందరికీ ఆదర్శ మూర్తి చాకలి ఐలమ్మ. అడ్వకేట్ అకారి రాజేశం.



ధర్మారం(సింగిడి): చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మరియు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు అకారి రాజేశం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అకారి రాజేశం మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసా హసాలకు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటా నికి ప్రతీకగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం సమాజా నికి స్ఫూర్తిదా యకమని, ఆమె ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామపంచాయతీ సెక్రటరీ ఎడపెల్లి సంతోష్, సల్వాజి మాధవరావు, అర్ధవెల్లి రాము, అమరపెల్లి నారాయణ, దేవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ధైర్య సాహసాలు చిర స్మరణీయం



ఆర్మూర్, (సింగిడి): నిరుపేద బడుగు బలహీన వర్గాల తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన వీర నారి అని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల రాజేందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కొనియాడారు. శనివారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వీర నారి సాకలి ఐలమ్మను తిమ్మాపూర్ పాలకవర్గ సభ్యులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బహుజన మహిళల ఆత్మగౌరవానికి ఆమె ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, రజక సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

వేలంలో లడ్డూను దక్కించుకున్న ఎస్.కె.పి సంస్థ చైర్మన్ శివ కృష్ణ గౌడ్



ఆర్మూర్, (సింగిడి): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్ ముదిరాజ్ సంఘం ఆవరణలో 'విశ్వసేన యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేలంలో ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్. కె.పి. స్పేసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ పాలెం శివకృష్ణగౌడ్ పేరున పాలెం గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఆరిఫ్, మహేందర్‌గౌడ్, మస్తగిరిలు పోటీపడి 51,000లకు గణపతి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ సీ.ఐ.సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. హిందూ వాహిని నాయకుడు మందుల బాలు ఆధ్వర్యంలో వేలం పాట ప్రక్రియను నిర్వహించారు. అనంతరం ప్రఖ్యాత పురోహితులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో లడ్డూ విజేత శివకృష్ణ గౌడ్‌తో గణపతికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం నిర్వాహకులు శివకృష్ణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ, యువత ఆధ్యాత్మిక భావనతో పాటు సమాజ సేవలో ముందుండా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.జే. సైదు, రమేష్, కంతం సాయికుమార్, నేలకంటి విశాల్, బశెట్టి రాజ్‌కుమార్, రంగు ప్రవీణ్, జక్కం నిశాంత్‌లతో పాటు భక్తులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జయప్రదం చేయండి

టీయూడబ్ల్యుజె (ఐజేయు) జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, ఎస్ సంపత్ కుమార్



చింతల మానేపల్లి (సింగిడి):: మండలంలోని రైతువేదిక వద్ద జరిగిన సభలో జిల్లా జర్నలిస్టుల హక్కుల సాధన, హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 7వ తేదీన నిర్వహిస్తున్న జిల్లా టియుడబ్ల్యూజే మూడో మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలు తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే- ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా 3వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల, ఇండ్లు దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్యంగా ఉండి పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 7 తేదీ బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని అసిఫాబాద్ లోని ఏ రోజు గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా మహాసభ ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. జర్నలిస్టులు హక్కుల సాధన , జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ గౌడ్, జిల్లా నాయకులు రాధాకృష్ణ చారి, జర్నలిస్టులు చౌదరి హరి, సత్పోతే తిరుపతి, దుబ్బుల మహేష్, కోట సాయి, చౌదరి లక్ష్మణ్, గుర్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ కొరతతో ఓసీపీ-3లో యంత్రాలకు బ్రేక్‌డౌన్లు

రోజూ 20-30 వాహనాలు నిలిచిపోతున్నా పట్టించుకోరా?

యాజమాన్యం తీరుతో కార్మికులపై అదనపు పని భారం

లాభాలు వెంటనే ప్రకటించి కార్మికులకు వాటా ఇవ్వాలి

టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి): సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 డివిజన్ పరిధిలోలో ఓసీపీ-3లో అవసరమైన మెటీరియల్, పనిముట్లు, స్పేర్స్ అందుబాటులో లేకపోవడంతో యంత్రాలు తరచూ బ్రేక్‌డౌన్లకు గురవుతున్నాయని, దీంతో కార్మికులపై పని భారం పెరుగుతోందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆర్జీ-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఓసీపీ-3 కృషి భవన్‌ను సందర్శించిన ఆయన అక్కడ పనిచేస్తున్న కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను ఐలి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ఓసీపీ-3లో కనీస అవసరమైన మెటీరియల్ కూడా సకాలంలో అందుబాటులో లేకపోవడంతో ప్రతిరోజూ సుమారు 20 నుంచి 30 వాహనాలు బ్రేక్‌డౌన్‌లో ఉంటున్నాయని తెలిపారు. చిన్నచిన్న సమస్యలను సైతం యాజమాన్యం సకాలంలో పరిష్కరించకపోవడంతో యంత్రాల పనితీరు దెబ్బతింటోందని, ఉత్పత్తిపై ప్రభావం పడటంతో పాటు కార్మికులపై అదనపు పని భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ సమీపిస్తున్నప్పటికీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి లాభాలను ఇప్పటి వరకు స్పష్టంగా ప్రకటించకపోవడం పై కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే లాభాలను ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఐలి శ్రీనివాస్



మాట్లాడుతూ, సింగరేణి సంస్థ వివిధ అవసరాలకు నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, సంస్థ ఉత్పత్తి సజావుగా సాగేందుకు అవసరమైన మెటీరియల్, స్పేర్స్ కొనుగోలుకు నిధులు లేవని చెప్పడం శోచనీయమన్నారు. యంత్రాలకు అవసరమైన స్పేర్స్, మెటీరియల్‌ను వెంటనే సమకూర్చి బ్రేక్‌డౌన్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి సాధించడంలో ఎదురవుతున్న సమస్యలకు మెటీరియల్ కొరత కూడా ఒక కారణమని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల మెటీరియల్‌ను ముందుగానే అందుబాటులో ఉంచి, యంత్రాలు నిరంతరాయంగా పనిచేసేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరపు లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, ఓసీపీ-3లో నెలకొన్న మెటీరియల్ కొరతను పరిష్కరించడంతో పాటు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వీడి సమస్యలను పరిష్కరించడం పై దృష్టిసరించాలన్నారు, లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఆయన వెంట యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, మార్క నరేష్, మహేందర్, కనకరాజు, పూర్ణచందర్, అంబి రాకేష్, గుజ్జుల రాజేందర్, రౌతు రాజు తదితర నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అవసరం

ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి: చింతకింది కుమారస్వామి.

నల్లబెల్లి, (సింగిడి): ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం మరింత పారదర్శకంగా,వ్యవహరించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, ఓటర్ల హక్కులకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కందికొండ రాములు, మాజీ సర్పంచ్ మామిళ్ల మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, నాగలి ప్రకాష్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో,కుమారస్వామి మాట్లాడారు. ఎన్నికల సంఘం సభ్యుల నియామక ప్రక్రియలో మార్పుల వల్ల దాని స్వతంత్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నా యని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నేతలకు భాగస్వామ్యం కల్పించే విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలపై, ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించే సందర్భంలో సంబంధిత ఓటర్లకు తగిన సమాచారం అందించి, తిరిగి నమోదు చేసుకునే ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తయిన అనంతరం పోలింగ్‌కు సంబంధించిన ఫొటోలు,



వీడియోలు, సీసీటీవీ తదితర ఆధారాలను నిబంధనల ప్రకారం భద్రపరచాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరే సమాచారంపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా తన విశ్వసనీయతను కాపాడుకోవాలని కుమారస్వామి,పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత,జవాబుదారీతనం పెంచాలని, ఇందుకోసం ప్రజాతంత్రవాదులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

నల్లబెల్లి, (సింగిడి): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పలువురు నాయకులు అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం ఆమె 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా,రాష్ట్రవ్యాప్తంగా నివాళుల కార్యక్రమా లు జరిగాయి. నల్లబెల్లి గ్రామ రజక సంఘం అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, జిల్లా రజక సంఘం నాయకుడు, నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాటి భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లబెల్లి రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నాగెల్లి మొగిలి, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకింది కుమారస్వామి, సీపీఎం మండల నాయకులు బొడిగె సమ్మయ్య, కడియాల మనోహార్, గుండాల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమ నాయకులు పరికి కోర్నెల్ ఆకుల సాంబరావు, దళిత రత్నం పరికి రత్నం, తెలంగాణ ఉద్యమ నాయకుడు మామిండ్ల ఐలయ్య, సీపీఐ మండల నాయకుడు కడియాల క్రాంతికుమార్ రజక సంఘం మండల నాయకులు పోదిల్ల శోభన్, వైనాల అశోక్, ఆవునూరి కిషోర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత, రంగాపురం, ప్రధానోపాధ్యాయుడు పున్నం యాకూబ్‌రెడ్డి, కొండయ్యలపల్లి మాజీ



సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి, పెండ్యాల మహేందర్, రజక సంఘం నాయకులు వైనాల జక్కయ్య, సార మల్లయ్య, పెద్ద వీరస్వామి, పున్నం రాజ్‌కుమార్, గుండేటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. నల్లబెల్లి మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్యాయంపై తిరుగుబాటు జెండా.. చాకలి ఐలమ్మ!

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్

రైతాంగ హక్కుల కోసం అలుపెరగని పోరాటం.. అణగారిన వర్గాలకు ఆత్మవిశ్వాసం నింపిన వీరవనిత ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

అంతర్గాం, (సింగిడి): తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని అంతర్గాం మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్ పాల్గొని, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. అణచివేత, దోపిడీ, అన్యాయాలకు తలొగ్గకుండా పేదరైతుల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన అసాధారణ మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజల పక్షాన నిలిచిన ఆమె పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.

పోరాట పటిమకు ప్రతీక ఐలమ్మ

భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాలు తమ హక్కుల కోసం ప్రశ్నించేలా ఆమె పోరాటం



స్ఫూర్తినిచ్చిందన్నారు.
మహిళా శక్తికి చిరునామా.. సామాజిక సమానత్వానికి బాట మహిళల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రైతుల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ ప్రజా ఉద్యమాల చరిత్రలో ఆమె త్యాగాలు, పోరాట పటిమకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

యువత ఐలమ్మ జీవితాన్ని తెలుసుకోవాలి

చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకోవడంతో పాటు, ఆమె చూపిన ధైర్యం, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజల కోసం పనిచేసే దిశగా యువత ముందుకు రావాలని కోరారు. అనంతరం చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఈరవత్రి అనిల్ జన్మదినోత్సవ వేడుకలు...



ఆర్మూర్, (సింగిడి): రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదినోత్సవ వేడుకలను కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారంకమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ప్రస్తుత రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ కృషి చేస్తున్నారని, ఈరవత్రి అనిల్ మరిన్ని పదవులు చేపట్టాలని, ఆయురారోగ్య ఉండాలని, మరింత ప్రజలకు సేవ చేసే శక్తిని ఆ భగవంతు డు కల్పించాలని మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు కోరుకున్నారు. ఈ జన్మ దినోత్సవ వేడుకలలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలెపు నరసయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, వైస్ చైర్మన్ బుచ్చన్న, జిల్లా మైనార్టీ నాయకులు రఫీ, జిల్లా కిషన్ కేతు ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్, కమ్మర్పల్లి అధ్యక్షులు సాల్లూరి గణేష్, కమ్మర్పల్లి మండల మాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ, వెన్నెల దేవేందర్, సంజీవ్, పాషా, ప్రసాద్, శైలేందర్, అజర్, జగదీష్, చిటకేసి గంగాధర్, దూలూరు కిషన్, పలువురు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



తొర్రూరు, (సింగిడి): అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని చర్లపాలెం సర్పంచ్ ధర్మారపు మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని చర్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణేలక్ష్యంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 9 వరకు నిర్వహించే పోషణ మాసంలోభాగంగా ఈసీసీఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ విజయలక్ష్మితో కలిసి సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోఅందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పోషకాలతో కూడిన ఆహారం,పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన శైలి పెంపొందించుకోవాలని కోరారు. అంగన్వాడిసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌రవీందర్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడి టీచర్లురజిత, చంద్రకళ, బాలింతలు,గర్భిణీలు,చిన్నారులు పాల్గొన్నారు.

బదిరులకు ఉచిత వైద్య సేవలు

ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శిబిరం.



నల్లబెల్లి, (సింగిడి): ప్రపంచ బదిరుల దినోత్సవా న్ని,పురస్కరించు కుని బదిర విద్యార్థులు, బదిరుల ఆరోగ్యం, హక్కులు, న్యాయ పరిరక్షణపై అవగాహన కల్పించేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హన్మకొండ సుబేదారిలోని శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాలలో నిర్వహించిన ఈ శిబిరానికి వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి వి.బి. నిర్మల గీతాంభ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బదిరులు, దివ్యాంగుల ఆరోగ్యం, హక్కులు, న్యాయ పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దివ్యాంగులు తమ హక్కులను తెలుసుకుని సమాజంలో సమాన అవకాశాలతో గౌరవప్రదమైన జీవితం గడిపేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. డీఎల్ఎస్ఏ వరంగల్ జిల్లా కార్యదర్శి కె. పూజ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దివ్యాంగులు తమ హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని చెప్పారు. న్యాయ సహాయం అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా డీడబ్ల్యూఓ రాజమణి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అర్హులైన వారు వినియోగించుకోవాలని కోరారు. విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రతకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలనిసూచించారు. శిబిరంలో వైద్య నిపుణులు బదిర విద్యార్థులు, బదిరులకు ఉచిత వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, సాధారణ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అనితారెడ్డి, డాక్టర్ అంగోత్ వీరన్న నాయక్, వరంగల్ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఎన్‌పీఆర్‌డీ ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, పాఠశాల ప్రిన్సిపాల్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. బదిర విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. బదిరులు సమాజంలో సమాన అవకాశాలతో, గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు ఆరోగ్యం, విద్య, ఉపాధి, న్యాయ సహాయం, సామాజిక భద్రత వంటి అంశాల్లో నిరంతర సహకారం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి.



నల్లబెల్లి, (సింగిడి): మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతిని, పురస్కరించుకుని నల్ల బెల్లి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండల పీఏసీఎస్ చైర్మన్ ఎర్ర బెల్లి రఘుపతిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైనాల అశోక్ మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి దూరదృష్టితో దిశానిర్దేశం చేసిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థికసంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు, దోహదపడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఇస్తారి శేఖర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింధూరి తిరుపతిరావు, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని మల్లయ్య, సర్పంచ్ భూక్య భద్రమ్మ బావుసింగ్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కుంచాల రాజు, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, నల్లబెల్లి వార్డు సభ్యుడు మాసంపల్లి అఖిల్, జెట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

తొర్రూరు, (సింగిడి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడంజరిగింది. రైతాంగ పోరాట చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు,ఆమె చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీ యమని, చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగాతొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి రవీంద్రచారి,తొర్రూర్ పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మవిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, భూస్వాముల దోపిడీకి, సామాజికఅన్యాయానికి ఎదురొడ్డి పేదలు, రైతులు, మహిళల హక్కుల కోసం పోరాడిన గొప్పయోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సమానత్వం, ఆత్మగౌరవం, సామాజికన్యాయం కోసం ఆమె సాగించిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయక



అధ్యాయంగా నిలిచిందన్నారు. నేటి యువత చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని అన్యాయానికిఎదురొడ్డి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ డైరెక్టర్ అచ్చిరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్‌వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి యాకయ్య,గుండాల నరసయ్య చిత్తలూరీ శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,ఎడ్ల వెంకటరెడ్డి,మనోహార్,కర్ర అశోక్ రెడ్డి,నల్లపు రాజు, ,మంగళపల్లి స్వామి, సోమయ్యతదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

వరసిద్ధి సిల్క్స్ షోరూంను ప్రారంభించిన సినినటి రాజ్ పూత్ పాయల్



హన్మకొండ, (సింగిడి): హనుమకొండ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన వరసిద్ధి సిల్క్స్ షోరూం ను శనివారం ప్రముఖ సినినటి రాజ్ పూత్ పాయల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సినినటి రాజ్‌పూత్ పాయల్ మాట్లాడుతూ వరంగల్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు.వరసిద్ధి సిల్క్స్ షోరూం ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఇందులో సరి కొత్త డిజైన్ ల తో కూడిన సారీలు, డ్రెస్లు ఉన్నాయని అందరూ విచ్చేసి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే దసరా, దీపావళి పండుగలకు సరికొత్త అవకాశం ఉంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిని నటి అభిమానుల కు వివాదం చేశారు. ఈ కార్యక్రమం లో వరసిద్ధి సిల్క్స్ షోరూం యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటితరానికి ఆదర్శం

బీసీ లకు రాజ్యాధికారం రావాలంటే ఐక్యశీగా పోరాడాలి.

కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్.



హన్మకొండ,(సింగిడి):తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. తొలుత రాంనగర్ లోని బీసీ భవన్ లో ఓబీసీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుడా మాజీ చైర్మన్,ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్ నివాళులర్పించారు.. అనంతరం శాయంపేటలో రజకసంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ. అణచివేతదోపిడికి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు.మహిళలు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీలకు బీసీల పైన ప్రేమ ఉంటే ఎన్నికలలో టికెట్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవంతో బిసి రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, తెలుగు అకాడమీ చైర్మన్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, రావుల సుదర్శన్, వేణు మాధవ్ గౌడ్, సహదేవ్, చక్రపాణి,పలువురు బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి



నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి): రీవల్యూషనరీ సోషలిస్టు పార్టీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, రైతాంగ ఉద్యమ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ నిజాం పాలనలోని భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన అసామాన్య మహిళ చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ ప్రజా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడం అంటే ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడమేనని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్యా--వైద్య రంగాల నిర్లక్ష్యం, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల నరేష్, ఎఐపీఎస్ యూ నాయకులు గోపాల్ సింగ్ ఠాగూర్, సూర్యపాల్, రంజిత్, రాజేందర్, కృష్ణ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

బోడ అమృత్ తండాలో వినాయక నిమజ్జనం

- రూ.36 వేలతో లడ్డూను దక్కించుకున్న విజయ్ దంపతులు



డోర్నకల్/మరిపెడ (సింగిడి): మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డు బోడ అమృత్ తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 5వ వార్డు కౌన్సిలర్ బోడా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో బోడ అమృత్ తండా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు,భక్తుల నినాదాల నడుమ యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో వీఆర్ హోటల్ విజయ్ దంపతులు రూ. 36,000కు లడ్డూను దక్కించుకున్నారు. పట్టు వస్త్రాలను బోడ నవీన్ రూ. 3,116కు, హుండీ కప్పును నిఖిల్ నవీన్ రూ. 5,600కు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బోడ అమృత్ తండా ప్రజల సహకారంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు డీజే చరణ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బోడ రెడ్డి, డీజే చరణ్, సాయికుమార్, నరేష్, సుధాకర్, రాజా, మహేష్, భూక్య తిరుపతి, ఇందు, అఖిల్, అంకేష్, పవన్, సుమిత్, గండి సాయి, బోడ మంచా. లాలూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి సీడీపీఓపై ఏసీబీ ట్రాప్

రూ.63 వేల నగదు స్వీకరిస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ వెల్లడి

21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలకు సంబంధించి నగదు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు

ఆదిలాబాద్ రేంజ్ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో ట్రాప్..

మెట్‌పల్లి, (సింగిడి):మెట్‌పల్లి సీడీపీఓ దరోజు పద్మను రూ. 63 వేల నగదు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు వెల్లడించారు. మెట్‌పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలకు సంబంధించి అనుకూలంగా వ్యవహరించేందుకు నగదు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ట్రాప్ నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫిర్యాదు ఆధారంగా చర్యలు

ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలో 21 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల తనిఖీల సమయంలో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా అనుకూలంగా వ్యవహరించేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ. 1,000 చొప్పున మూడు నెలలకు రూ. 3,000 ఇవ్వాలని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని అధికారులు తెలిపారు. ఈ లెక్కన 21 కేంద్రాలకు మూడు నెలలకు కలిపి రూ. 63 వేలుగా మొత్తం వచ్చినట్లు పేర్కొన్నారు.



ఫిర్యాదు అందిన అనంతరం ఏసీబీ అధికారులు నిబంధనల ప్రకారం ట్రాప్ నిర్వహించినట్లు తెలిపారు. ఓ అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఫిర్యాదుదారుడి నుంచి రూ. 63 వేల నగదును స్వీకరిస్తున్న సమయంలో సీడీపీఓను పట్టుకున్నట్లు వెల్లడించారు. ట్రాప్ సందర్భంగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఇన్‌చార్జిగా డీఎస్పీ మధు

కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ గణేష్ వినాయక నిమజ్జనం బందోబస్తు విధుల్లో ఉన్న నేపథ్యంలో.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ మధును మెట్‌పల్లికి ఇన్‌చార్జిగా పంపించినట్లు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ట్రాప్ ప్రక్రియ కొనసాగినట్లు అధికారులు వెల్లడించారు.



తదుపరి న్యాయ ప్రక్రియ

ట్రాప్ అనంతరం సీడీపీఓ దరోజు పద్మను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తదుపరి న్యాయ ప్రక్రియలో భాగంగా కరీంనగర్‌లోని ఎసీపీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడించే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యవహారంలో ఏసీబీ అధికారులు చేసిన ప్రకటన, నమోదైన ఫిర్యాదు ఆధారంగానే వివరాలు వెల్లడిస్తున్నామని, ఆరోపణలకు సంబంధించి తుది నిర్ణయం సంబంధిత న్యాయ ప్రక్రియలోనే తేలాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు

ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లయితే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. 9440446106 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

దివ్యాంగులు స్వయం ఆధారిత జీవనంవైపు ముందుకు సాగాలి

వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ

వరంగల్, (సింగిడి):వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి.పూజ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల లోని వినికిడి లోపం గల విద్యార్థులకు హనుమకొండ, వరంగల్‌జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ,మెడికవర్ హాస్పిటల్, హంటర్ రోడ్, వరంగల్ వారి సహకారంతో ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కందుకూరి పూజ , వరంగల్ జిల్లావైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి. రాజారెడ్డి, వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజ మణి, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డా.అనిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.శిబిరంలోని డాక్టర్లు విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సంబంధిత వైద్య సలహాలు అందించారు. వినికిడి లోపం గల విద్యార్థులకు సమాన ఆరో గ్య సేవలు, విద్యా అవకాశాలు, న్యాయ సహా యం వారి హక్కులపై అవగాహన కల్పించ డమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే దివ్యాంగజన్ కౌశల్ వికాస్ ద్వారా దివ్యాంగు లకు నైపుణ్య



శిక్షణ, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను అందుబా టులోకి తీసుకురావడం జరుగుతోంది అని వాటి గురించి వివరించారు. ఈ రెండు కార్యక్ర మాలను దివ్యాంగులు సద్వినియోగం చేసు కుని నైపుణ్యాలను పెంపొందించుకుని స్వ యం ఆధారిత జీవనం వైపు ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "వినికిడి లోపం గల వ్యక్తులతో సమర్థవంతమైన సంభాషణకు సంకేత భాష (ప్రత్యేక భాష) కీలకమైన సాధన మని, అయితే సాధారణ ప్రజల్లో సంకేత భాష పై అవగాహన కల్పించుట కొరకు పాఠశా లలు, కళాశాలల్లో ప్రాథమిక సంకేత భాష బోధనకు జిల్లా విద్యా శాఖాధికారి సహకారం తో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినికిడి లోపం గల వ్యక్తులతో సాధారణ విద్యార్థులు, ఉపాధ్యాయులు సమాజంలోని ఇతర వర్గాలు సులభంగా సంభాషించగలిగేలా ప్రాథమిక సంకేత భాషపై అవగాహన కల్పించడం ద్వారా సమగ్ర సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.వినికిడి లోపం ఒక అడ్డంకి కాకుండా, ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు మరియు గౌరవంతో జీవించే హక్కు ఉందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శిబిరంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు మెడికవర్ హాస్పిటల్, హంటర్ రోడ్ వారి సహకారంతో ఈ.ఎన్.టి., ఆడియోమెట్రీ, కంటి సంబంధ, మధుమేహ, జనరల్ ఫిజిషియన్, దంత, రక్త సంబంధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు సంబంధిత మందులు అందించడం జరిగింది.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయం

కాటారం, (సింగిడి):తెలంగాణ ప్రజల హక్కులు, పేదలు, రైతుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం, పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా కాటారం మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చాకలి ఐలమ్మ తన హక్కుల కోసం వెనుకడుగు వేయకుండా పోరాడారని తెలిపారు. భూస్వామ్య దోపిడీ, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేదలు, రైతుల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం సమాజంలో చైతన్యాన్ని నింపిందని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చూపిన బాటను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళలు విద్య, రాజకీయాలు, సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.



కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడువలి, ఉపసర్పంచ్ కొండగొర్ల బాణయ్య, వార్డు సభ్యులు పసుల మొగిలి, కొర్ర శ్రీకాంత్, రజక సంఘం నాయకులు ముసపురి నర్సయ్య, ఐలయ్య, పెనుగొండ శ్రీనివాస్, గుడికందుల శంకర్, పైడాకుల సురేష్, పున్నం శంకర్, పెనుగొండ బాపు, పున్నం సుమన్, కల్లగుంట సురేష్, నడిగోట సాగర్, కనుకుల తరుణ్, ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మ సమ్మిరెడ్డి, తాటి బాపు, కోట్టే సతీష్, గంట దేవదాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్, గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

ఆర్మూర్,(సింగిడి):బాల్కొండ నియోజకవర్గ మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. సి. గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం రోజున గ్రామ లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. గ్రామంలోని 12 మంది లబ్ధిదారులకు 2 లక్షల 53,000 వేల రూపాయలను గ్రామంలోని లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్,నిధులు మంజూరు చేసిన సీ.ఎం. రేవంత్‌రెడ్డికి, ఆర్థిక సహాయం నిధులు సకాలంలో అందించేందుకు విచ్చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ అన్నకు, లబ్ధిదారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

కాటారం(సింగిడి):కాటారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెప్పల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెప్పల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ అన్యాయానికి తలవంచకుండా ధైర్యంగా పోరాడిన గొప్ప మహిళ అని అన్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయి గా నిలిచిపోయిందన్నారు.ఐలమ్మ తన భూమి కోసం మాత్రమే కాకుండా తనలాంటి ఎంతోమంది పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. అన్యాయం ఎంత పెద్దదైనా ధైర్యంగా ఎదుర్కోవాలనే స్ఫూర్తిని ఆమె తన జీవితంతో చూపించారని అన్నారు. హక్కుల కోసం పోరాడే ధైర్యం ఉంటే సామాన్య వ్యక్తి సైతం చరిత్రలో మార్పు తీసుకురాగలడనే సందేశాన్ని ఐలమ్మ జీవితం అందిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ ఆత్మగౌరవం, మహిళా ధైర్యం, సామాజిక న్యాయం కోసం ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగాలను నేటి తరాలు స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీసీసీ



అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ముత్తారం మండల అధ్యక్షుడు జాడి రాజయ్య, కాటారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేముసూరి ప్రభాకర్‌రెడ్డి, కాటారం మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, కాటారం మండల యూత్ అధ్యక్షుడు చిటూరు మహేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అజ్మీర కిషన్‌నాయక్, కుంభం రమేష్‌రెడ్డి, గడవేన దేవేందర్, ఐయిత శకుంతల, భూపెల్లి రాజు, పసుల మొగిలి, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, దేవదాస్, జాగరి రాజబాపు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఐలమ్మకు నివాళులు అర్పించారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆర్మూర్ నారాయణ హైస్కూల్ విద్యార్థి నిహాల్ చంద్ర ఎంపిక



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):ఈ నెల 11వ తేదినుంచి 13వ-కు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో నిర్వహించిన 13వ తెలంగాణ రాష్ట్ర సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నారాయణ హైస్కూల్ ఆర్మూర్ విద్యార్థి ఎం. నిహాల్ చంద్ర పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచాడు. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన నిహాల్ చంద్ర ప్రాబబుల్స్ జట్టుకు ఎంపిక య్యాడు. అనంతరం కమ్మర్‌పల్లి గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియంలో ఈ నెల 23వ తేది నుండి 25 వరకు నిర్వహించిన రాష్ట్ర జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొని తన ప్రతిభను మరోసారి నిరూపించుకుని తుది రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 27 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లో నిర్వహించనున్న 39వ జాతీయ సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు నిహాల్ చంద్ర ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ రజనీకుమారి మాట్లాడుతు జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ఆర్మూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ఎం. నిహాల్ చంద్రను జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ పటేల్, డీన్ సంతోష్, పాఠశాల, వ్యాయామ ఉపాధ్యాయులు మీనా, మోహన్ లు అభినందించారు.

ఇంటింటా ఆనందం.. ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం



బిక్కనూర్, (సింగిడి): బిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం కానుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి సాయిగౌడ్, ఉపసర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై

ప్రజలు శ్రద్ధ చూపాలి



బిక్కనూర్, (సింగిడి):బిక్కనూర్ పట్టణం 16వ వార్డు సభ్యు లు కర్రోల రాజు ఆధ్వర్యం లో వార్డులో గడ్డిమందు పిచికారీ చేయించారు. వార్డులో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని కోరారు. వార్డు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న వార్డు సభ్యులు కర్రోల రాజును వార్డు ప్రజలు అభినందించారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.



మహిళ అదృశ్యం.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



భిక్కనూర్, (సింగిడి): భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన సుమయ్య బేగం (26) అదృశ్యమైనట్లు భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఆమె భర్త షేక్ పర్వేజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం సుమారు 8 గంటలకు షేక్ పర్వేజ్ ప్లంబింగ్ పనికి వెళ్లాడు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భోజనం కోసం ఇంటికి తిరిగి రాగా, భార్య ఇంట్లో కనిపించలేదు. బంధువుల ఇళ్లతో పాటు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.అదృశ్యమైన సుమయ్య బేగం స్వస్థలం మహారాష్ట్రలోని డెగ్లూర్. ఆమె ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ, ఎస్‌హెచ్ఓ ఎస్. అనిల్ కోరారు. మహిళ ఆచూకీ గుర్తించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రావూస్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

వనపర్తి ప్రతినిధి,(సింగిడి): వనపర్తి పట్టణంలోని రావూస్‌జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఎంబి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లాఇంటర్మీడియట్ వి

ఆ భారాన్ని మహిళలపై

మోపడం ఆపండి!

సామాజిక మాధ్యమాల్లో స్త్రీ ద్వేషపూరిత చర్చను.. స్త్రీ, పురుషుల మధ్య పోరాటంగా చూడకూడదని అన్నారు హిందీ నటి కృతిసనన్. ఇటీవల బిహార్‌లోని జముయి జిల్లాలో ఓ మైనర్ విద్యార్థినిని చుట్టుముట్టి లైంగికంగా వేధించిన ఘటనపై సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాల నేపథ్యంలో.. ఆ సంఘటనను ప్రస్తావించకుండానే కృతి ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇది స్త్రీ, పురుషుల మధ్య పోరాటం కాదు. స్త్రీలను తక్కువగా చూసే పురుషులకు, అలాగే పితృస్వామ్యాన్ని ఒక సాంస్కృతిక విలువగా భావిస్తున్న స్త్రీలకు మధ్య జరుగుతున్న పోరాటం. లైంగిక హింస నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో మహిళలకు ఇంకెంత కాలం బోధిస్తూనే ఉంటారు? పురుషులకు మహిళలను వేధించవద్దని ఎందుకు చెప్పడం లేదు? ఒక మైనర్‌పై అత్యాచారం జరిగినప్పుడు ఆ దారుణానికి పాల్పడిన వ్యక్తి మనస్తత్వం ఎలాంటిది అని ఎందుకు ప్రశ్నించరు? దానికి బదులుగా అందరూ ఆ అమ్మాయి ఏ దుస్తులు వేసుకుంది, ఎక్కడ ఉంది, ఎవరితో ఉంది, ఎందుకు బయటకు వెళ్లింది, ఆమె కుటుంబం ఎందుకు అనుమతించింది అని అడుగుతూనే ఉంటారు. తమను తాము సురక్షితంగా ఉంచుకునేందుకు మరింత జాగ్రత్తగా ఉండాలని మహిళలకు ప్రతిసారీ చెప్పడం ఆపండి. పురుషులకు మహిళలను గౌరవంగా చూడటం, తమ హద్దుల్లో ఉండడం నేర్పించాలి. వారి ప్రవర్తనకు బాధ్యత వహించడం, అంగీకారం, గౌరవం అంటే ఏమిటో తెలియజేయాలి. తప్పుగా ప్రవర్తించే పురుషుల తప్పుల భారాన్ని మహిళలపై మోపడం ఆపండి" అని అందులో పేర్కొన్నారు కృతి

సిన్మా సింగిడి
Cinma Singidi

ఆదివారం
27-9-2026

singidinews@gmail.com



సంగీతం నుంచి

సినిమాల దాకా..

చైత్ర జె. ఆచార్ భారతీయ నటి మరియు నేపథ్య గాయని. బెంగళూరులో జన్మించిన ఈమె, పరిక్రమ హ్యుమానిటీ ఫౌండేషన్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసి, ఎం.ఎస్. రామయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ చదివింది. నటన: 'బెంగళూరు క్వీన్స్' అనే వెబ్ సిరీస్‌తో కెరీర్ ప్రారంభించి, 2019లో 'మహీరా' చిత్రంతో కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత గిల్కీ, తలేదండ, ఆ దృశ్య, బ్లింక్, సప్త సాగరదాచే ఎల్లో (తెలుగులో 'సప్త సాగరాలు దాటి' సైడ్-ఎ డ సైడ్-బి) వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు పొందింది. గానం: మొదట కోరస్ సింగర్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆమె, 'గరుడ గమన వృషభ వాహన' చిత్రంలో పాడిన "సోజుగడ సూజుమల్లిగే" పాటతో విశేష ప్రాచుర్యం పొందింది. పురస్కారం: "సోజుగడ సూజుమల్లిగే" పాటకుగాను 2022లో 10వ సైమా (ూ××హీూ) అవార్డ్స్‌లో ఉత్తమ నేపథ్య గాయని పురస్కారాన్ని అందుకుంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737